నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 02 అక్టోబర్ 2024 : పేజీలు 8

## సామాజిక ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్ :కడప నగరం పరిధిలో మంగళవారం శాసన సభ్యురాలు ఆర్. మాధవిరెడ్డి సామాజిక ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కడప నగరంలోనిని 3 వ డివిజన్ చలమారెడ్డి పల్లే లో ఫించన్ల పంపిణీ కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం కడప నగరంలో నీ రాజీవ్ పార్క్ వద్ద మెప్మ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో లో అర్బన్ మార్కెటింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు. కడప నగరంలోనీ 5 వ డివిజన్ అశోక్ నగర్‌లో మస్జిద్ వద్ద నూతన రేషన్‌షాప్ ప్రారంభోత్సవం, ఫించన్ల పంపిణీ కార్యక్రమం పాల్గొన్నారు. కడప నగరంలో నీ రాజీవ్ మార్గ్ వద్ద స్వచ్ఛత హి సేవా , ప్లాస్టిక్ సామాన్ల రీసైకిల్డ్ ప్రొడక్ట్ కౌంటర్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కడప నగరంలో నీ దేవుని కడప రోడు లో ఉన్న పొదర్ స్కూల్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా గంటా నరహరి



రాజంపేట, మేజర్ న్యూస్ వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శిగా గంటా నరహరి ని నియమిస్తూ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ఎన్నికలకు ముందు టీడీపి ని వీడి వైసీపి లో చేరారు. అన్నమయ్య జిల్లాకు చెందిన గంటా నరహరి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలో టిడిపి పార్టీ అభివృద్ధి కోసం విశేష కృషి చేశారు. అన్నమయ్య జిల్లాకు చెందిన గంటా నరహరి మొదట టిడిపి రాజంపేట పార్లమెంటు అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తర్వాత జరిగిన పరిణామాల వల్ల రాజంపేట అసెంబ్లీకి పోటీ చేయాలని భావించిన ఘంటా నరహరి, తనకు పార్లమెంటు సీటు వద్దని రాజంపేట సీటు కావాలని కోరారు. రాజంపేట సీటు వచ్చే అవకాశం లేకపోవడంతో పార్టీని వీడి జనసేనలో చేరారు. తిరుపతి జనసేన టికెట్ వస్తుందని భావించినప్పటికీ రాకపోవడంతో ఎన్నికల ముందు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. గడచిన ఎన్నికలలో వైసీపీ తరపున విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు, వైసిపి కోసం ఎన్నికలలో శక్తి వంచన లేకుండా కృషి చేయడంతో ఆయనకు రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చి వైసిపి అధిష్టానం సమీక్షిత స్థానం కల్పించింది. ఘంటా నరహరి ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తూ భారీగా ఖర్చుపెట్టి కార్యకర్తలకు అండగా ఉంటారని పేరు ఉంది. రాజకీయాలకు కొత్త అయిన ప్రజాసేవకు ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా పేరు ఉండడంతో ఏ పార్టీలోకి వెళ్లిన ఆయనకు సముచిత స్థానం లభిస్తుంది. వైసీపీలో రాష్ట్ర స్థాయి పదవి లభించడంతో భవిష్యత్తులో ఆయన వైసీపీ పార్టీలో మంచి స్థానం పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

### 40 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు

### మదనపల్లి జిల్లా ఆసుపత్రి వద్ద మిన్నంటిన ఆర్తనాదాలు





కురబలకోట,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగ లేదు. 40మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు. మదనపల్లి టు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మంగళవారం ఉదయం రోజు మాదిరిగానే మదనపల్లి నుండి గుర్రంకొండ మీదుగా గాలివీడు వెళ్ళింది.అక్కడి నుంచి తిరిగి ప్రయాణి కులతో మదనపల్లికి గుర్రం కొండ మీదుగా వస్తున్న సమయంలో మార్గమధ్యంలోని తంబళ్లపల్లె నియోజకవర్గం, కురబలకోట మండలంలోని అంగళ్లు సమీపాన ఉన్న సర్కారు తోపు వద్ద ఆర్టీసీ బస్సు- లారీ ఎదురెదురు ఢీకొన్నాయి.ఈ ఘోర ప్రమాదంలో ఆర్టీసీ బస్సులోని డ్రైవర్, కండక్టర్లు సహా 40మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడ్డ క్షతగాత్రులను 108 పైలెట్ సూరి, ఈఎంటి సుబ్రహ్మణ్యం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరి కొందరిని స్థానికంగా ఉండే ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. గాయపడ్డ వారికి ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు, సిబ్బంది మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్న మదనపల్లి మండలం, సిటిఎం గ్రామం, రెడ్డివారిపల్లెకు చెందిన రైతు సి.వెంకటసుబ్బయ్య (56), ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ రామకృష్ణ (58), గుర్రంకొండ మండలం, నడిం కండ్రిగకు చెందిన రైతు గిరిబాబు (46) పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరు, తిరుపతికు ప్రైవేట్ అంబులెన్స్‌లలో తరలించారు. 33 మంది బాధితులను జిల్లా ఆస్పత్రిలోని ఐసియు, స్పెషల్ వార్డులకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



చెన్నూరు మేజర్ న్యూస్ : తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ ఇటీవల జిల్లాలో దొంగతనాలు అధికమవుతున్నాయి.ఇటీవల కడప,రాజంపేటలో తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేస్తూ దొంగలు బీభత్సం సృష్టించారు.ఇదే తరహాలో స్థానిక ఓల్డ్ బ్యాంకు వీధిలో పెడబల్లి రాజేశ్వరమ్మ ఇంటిలో గుర్తుతెలియని దుండగులు కిటికీ అమర్చిన ఇనప రాడ్డును కత్తిరించి ఇంట్లోకి ప్రవేశించి ఇంటిని మొత్తం లూటీ చేశారు.బాధితురాలి కథనం మేరకు తన భర్త మరణించడంతో ఇంటిలో ఒంటరిగా ఉండలేక హైదరాబాదులో ఉన్నటువంటి నా కుమారుని వద్ద ఉండేదాన్ని అని అయితే ప్రతినెలా తనకు ప్రభుత్వం ఇచ్చే వితంతు పెన్షన్ తీసుకునేందుకు ఒకటవ తేదీన తన ఇంటికి వచ్చేదాన్ని అన్నారు.ప్రతి నెలలాగా మంగళవారం పెన్షన్ తీసుకునేందుకు వచ్చి ఇంటికి వేసిన తాలాన్ని తీయగా ఇంటిలో బీరువాలు తెరిచి ఉండడంతో పాటు ఇంటిలోనే బట్టలు సామాగ్రి చర్లచెదురుగా ఉండటాన్ని చూసి కంగుతిన్నానని అన్నారు. వెంటనే ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువాలో ఉన్నటువంటి సుమారు 80 వేల రూపాయల నగదు,50 గ్రాముల బంగారు నగలు,ఒకటిన్నర కేజీ వెండి అపహరించినట్లు గుర్తించానన్నారు.వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకే ఎన్టీఆర్ భరోసా

### అన్ని వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ : సమాజంలోని పేద బలహీన వర్గాలు గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందజేయడం జరుగుతోందని రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పథకం కింద రాయచోటి పట్టణంలోని శ్రీ వీరభద్ర స్వామి గుడి వెనుక 30వ వార్డులో సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ల సొమ్మును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవ్వాతాతలు, వితంతువులు వైకల్యం ఉన్నవారిని మంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను విచారించి పింఛన్ సొమ్మును అందజేశారు. నేరుగా తమ ఇంటి వద్దకే స్వయంగా మంత్రి వచ్చి పింఛన్ అందజేయడంతో లబ్ధిదారులు ఉబ్బితబ్బివడంతో పాటు ప్రభుత్వం తమకు భరోసాగా నిలుస్తోందని, పింఛన్ సొమ్ముతో గౌరవప్రదమైన జీవితాన్ని పొందగలుగుతామని, ఇది మంచి ప్రభుత్వమని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పింఛను మొత్తాన్ని పెంచి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాది ,గ్రస్తులకు నెలకు రూ.10 వేలు పింఛను ప్రభుత్వం అందజేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, వార్డ్ సచివాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటాం : సి.ఐ.



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలో అసాంఘిక కార్యకలాపాలైన త్రాగుడు, జూదం, మటక, నాటు సారాయి, మహిళల వేధింపులు లాంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, సి.ఐ. శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం కలసపాడు పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళాశాల పాఠశాలల వద్ద ఈటీజింగ్కు పాల్పడే విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు. రాత్రి వేళల్లో దూర ప్రాంతాల కు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ పై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వద్దని అలా ఇచ్చినట్లయితే వారు పట్టుబడినప్పుడు శిక్ష విధించబడనని చెప్పారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పాటించని వాహనదారుల కు ఖచ్చితమైన కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమాలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు పోలీసుల సూచనలు



యర్రగుంట్ల క్రైమ్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గ్రామాలలోని ద్విచక్ర వాహనదారులకు యర్రగుంట్ల సీఐ నరేష్ బాబు తగు సూచనలు తెలియ జేశారు. మంగళవారం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో, చెడు వ్యసనాలకు అలవాటు పడిన చాలా మంది యువకులు ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు పాల్పడుతున్నారని, తద్వారా వాహన దారులు రాత్రి నిద్రిస్తున్న సమయంలో వాహనాలు దొంగలు తీసుకవెళుతున్నారని అన్నారు. ద్విచక్ర వాహనాలు ఇంటి ఆవరణంలోని కాంపౌండ్‌లో ఉంచి ద్విచక్ర వాహనానికి, గేటుకి కూడా తాళాలు వేయాలని, కాంపౌండ్ లేనివారు ద్విచక్ర వాహనానికి ముందు చక్రానికి ఫ్రంట్ వీల్ లాక్ వేసుకోవడం వల్ల దొంగతనాలు జరగకుండా నివారించవచ్చు అన్నారు. ఫ్రంట్ వీల్ లాకులు స్పేర్ పార్ట్స్ షాపులో, ఆన్లైనలలో అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలు దొంగతనాలు జరగకుండా జాగ్రత్త వహిస్తారని ఆయన తెలిపారు.

## మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ విజేత అహోబిలాపురం హైస్కూల్ జట్టు



పులివెందుల, మేజర్‌న్యూస్ : జనావిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 1వ తేదీ మంగళవారం పులివెందుల లోని అహోబిలాపురం హైస్కూల్ లో జరిగిన పులివెందుల మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలో, అహోబిలాపురం హైస్కూల్ విద్యార్థుల జట్టు విజేతగా నిలిచింది. ఈ జట్టు ఈ నెల 27న జే.వి.వి.ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయిలో టెస్ట్‌కు అర్హత సాధించిందని ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, య.ఇ.ఓ శ్రీనివాసరెడ్డి తెలియజేస్తూ, పులివెందుల మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రైవేటు పాఠశాలల విజేతగా నిలిచిన నివేదిత స్కూల్ విద్యార్థులకు బహుమతులు శ్రీనివాస రెడ్డి, య.ఇ.ఓ అందజేసారు. ఈ కార్యక్రమంలో య.ఇ.ఒ-1 చంద్రశేఖర్ రావు-2.రామానాయుడు. జే.వి.వి కన్వీనర్ నాగేంద్ర మండలంలోని ఉన్నత పాఠశాలలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో రెస్టారెంట్లకు రాత్రి 12 గంటల వరకు అనుమతి ఇవ్వాలి

### కలెక్టర్‌ను కోరిన అసోసియేషన్ నేతలు



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: నగరం లోని హాటళ్ళు, రెస్టారెంట్లకు రాత్రి 12 గంటల వరకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కడప హెూటల్ అండ్ ఫుడ్ అసోసియేషన్ సభ్యు లు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపారాలు సరిగా లేనందున రెస్టారెంట్లు రాత్రి 12:00 గంటల వరకు తెరవ డానికి అనుమతి ఇవ్వాలని కోరారు దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, రెస్టారెంట్ల సర్వీసులు పొడిగించాలనే అవసరాన్ని అంగీకరించారని తెలిపారు దానికి సంబంధించి తగిన చర్యలు తీసుకుంటామని, తదుపరి సమాచారం తెలియజేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ గండికోట అభివృద్ధి పై దృష్టిపెట్టి, గండికోటలో పెట్టుబడి పెట్టాలని సూచించారని తెలిపారు. ప్రభుత్వం గండికోటను ప్రధాన పర్యాటక కేంద్రంగా త్వరిత గతిన అభివృద్ధి చేయాలని చూస్తుందని, అందుకు మద్దతు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారని తెలిపారు. ఇందులో కడప హెూటల్ అండ్ ఫుడ్ అసోసియేషన్ హానరరీ ప్రెసిడెంట్ కె చిన్నప్ప రెడ్డి ప్రెసిడెంట్ కె.ఎం.రషిద్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ టీ.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు రామకృష్ణ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు మొహమ్మద్ ఆజం, ఖజానా కిరణ్ కుమార్, అసోసి యేషన్ ప్రముఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## భూ బాధితుల జిల్లా సదస్సుకు బయలుదేరిన సిపిఐ



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండల సమితి సభ్యులు కలసపాడు మండల కార్యదర్శి గుడిమె సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కలసపాడు మండలం నుండి భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు 60 మంది సభ్యులు బద్వేల్ లో జిల్లా సదస్సు కు బయలుదేరారు.

## ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ ఆశ్రమానికి ప్రశంస పత్రం



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: అంతర్జా తీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా సమాజంలో నిరాదరణకు గురవుతున్న ఒంటరైన వృద్ధులను హ క్కున చేర్చుకుని ఆశ్రయం కల్పించ అన్ని తామై చేస్తు న్న అసమాన్యమైన స్వ చ్ఛంద సేవలను జిల్లా స్థాయిలో గుర్తించి వయో వృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ ఆశ్ర మ వ్యవస్థాపకుడు ఎద్దుల నాగేంద్రకి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ప్రశంస పత్రం అందించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ చాలా ఆనందంగా ఉందని ఇలాంటి పడకలతో నా బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు.

## ఉత్తమ సమాజ సేవకుడు అవార్డును అందుకున్న రామకృష్ణా రెడ్డి



కలసపాడు, మేజర్‌న్యూస్ : సమాజంలోని ఎంతోమంది అభాగ్యులను, అనాధలను ఆదరిస్తూ వారికి ఆశయం కల్పిస్తూ, అనాధ శవాలకు అంతిమ సంస్కారాలు నిర్వహిస్తూ, పేద పిల్లలకు విద్యాభివృద్ధికి కృషి చేస్తూ, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న కలసపాడు మండలంలో తెల్లపాడు గ్రామానికి చెందిన వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి గుర్తింపు లభించింది. మంగళవారం కడప కలెక్టరేట్ సభా భవనంలో నిర్వ హించిన కార్యక్రమంలో కలెక్టర్ లోతోటి శివశంకర్ రామకృష్ణారెడ్డి చేస్తున్న సేవలను అభినందిస్తూ ఉత్తమ సమాజ సేవకుడు అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తనకు సహకారం అందించే ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని, మరింత బాధ్యతగా సేవ చేసేందుకు పాటుపడతానని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మిట్టమానుపల్లి పప్పనపల్లి, గ్రామాలలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ మైక్రో ఇరిగేషన్ హార్టికల్చర్ యూనివర్సిటీ నుండి శాస్త్రవేత్తలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో వివిధ పంటల్లో ఉన్నటువంటి పురుగు, తెగుళ్లకు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పీ ప్రసన్న ఉద్యాన శాఖ అధికారి రామకృష్ణ డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్ యూనివర్సిటీ నుండి కెవికె వనిపెంట గుర్రప్ప సెరి కల్చర్ సిద్ధారెడ్డి మైక్రో ఇరిగేషన్ షర్మిల విఏఏ, రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మనుషులకు ఉపశమనాన్ని ఇచ్చే కాఫీ

### అంతర్జాతీయ కాఫీ డే



ముద్దనూరు మేజర్‌న్యూస్: మనుషుల జీవితాలలో రోజులో ఏదో ఒక సమయంలో ఉపశమనం కోసం కాఫీని తాగే అలవాటు ఎంతో మందికి ఉంది. ఉదయాన్నే కాఫీలు, టీ లు తాగడానికి జనం ఆయా కాఫీ, టీ అంగలకు చేరుకుంటూ ఉంటారు. సంతోషంగా మాట్లాడుకుంటూ, స్నేహితులతో కలిసి కాఫీ తాగుతూ కాస్త ఉపశమనం పొందుతూ ఉంటారు. అదే విధంగానే ముద్దనూరులో మంగళవారం అంతర్జాతీయ కాఫీ డే రోజున అనేకమంది కాఫీ ప్రియులు కాఫీని సేవిస్తూ, ఉపశమనం పొందుతూ, సరదాగా మాట్లాడుకుంటూ, కాఫీ సేవిస్తూ ఉండడం జరిగింది. కాఫీలు, టీలు మనుషుల జీవితాలలో భాగమైపోయాయి. కాఫీ, టీ ప్రియులతో ఆయా కాఫీ, టీ సెంటర్ కిక్కిరిసిపోయిన దృశ్యం.

# ఆలయ భూముల విషయంలో దుష్ప్రచారం మానుకోండి



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మదనపల్లె మండలం సీటీఎం గ్రామపంచాయతీ-2లోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ భూముల విక్రయం అవాస్తవమని,కొందరు వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఎన్డీఏ కూటమి నేతలు ఆరోపించారు.గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఆలయ మాన్యం భూమి ఐదెకరాలు ఉండేదన్నారు.ఇందులో మూడెకరాల భూమిని స్థల దాతలు వారి అవసరాల నిమిత్తం విక్రయించారన్నారు.అయితే ప్రస్తుతం ఆలయ పరిధిలో 1.36 ఎకరాల భూమి ఉందన్నారు.ఈనేపథ్యంలో ఆ మూడెకరాల భూమిని సీటీఎం మాజీ సర్పంచి రెడ్డిరాంప్రసాద్ రూ.రెండు కోట్లకు విక్రయించి సొమ్ము చేసుకున్నాడని కొన్ని పత్రికల్లో వార్తలు రాయించడం అవాస్తవమన్నారు. అన్నీ తెలిసినా కొందరు వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తూ ఆలయ ప్రతిష్టను దిగజారుస్తున్నారని మండిపడ్డారు.కాగా సీటీఎం-2 గ్రామసర్పంచి భర్త గత వైసీపీ పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను దురాక్రమణ, అన్యాక్రాంతం చేశాడని వాపోయారు. వంక,చెరువు పొరంబోగులను విక్రయించి సొమ్ము చేసుకున్నాడని ఆరోపించారు. తన కుటుంబీకుల పేరిట భూములను రిజిస్ట్రేషన్ చేయించి ఆక్రమణకు పాల్పడ్డాడని వివరించారు. తరాలుగా సీటీఎం గ్రామపంచాయతీ ప్రభుత్వ భూములను కాపాడుతూ వచ్చామన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కూటమి నేతలు ఓసూరి కిరణ్,చల్లా నరసింహులు, శ్రీనివాసులు, ప్రభాకర్ రెడ్డి, మిట్టపల్లి రాజు, కోసూరి వేమన్న, వెంకటశివ, నాగేంద్ర, రమణ, వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రజలకు కష్టాలను తీరుస్తున్న ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గంలో ప్రజలకు ఏకష్టం లేకుండ చూసేందుకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి కార్యక్రమం పండుగలా కొనసాగిస్తున్నాయని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాష అన్నారు.ఇందులో భాగంగా మంగళవారం ఉదయం నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి కొనసాగింది. ఎమ్మెల్యే షాజహాన్ బాషా పింఛన్ల పంపిణి కార్యక్రమంలో నేరుగా పాల్గొని లబ్ధిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మునుపెన్నడు లేనివిధంగా ప్రతి నెల ఒకటవ తేదీన ఈ కార్యక్రమం పూర్తి స్థాయిలో అమలు చేసి అందరికి భరోసా ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యన్నారు. ఇందులో భాగంగా మదనపల్లి ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషా ఉదయం చిలకవారివల్ల పల్లి నుండి ప్రారంభించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం మిట్టపల్లి, సిటియం-2, కొత్తవారిపల్లి-2, దుబ్బిగాని పల్లి,తురకపల్లి, తట్టివారిపల్లె, మదనపల్లె మున్సిపాలిటీ, రామసముద్రం, నిమ్మనపల్లి మండలాల్లోని పలు ప్రాంతాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణిలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఓబులవారిపల్లిలో పెన్షన్ పంపిణీ



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండల కేంద్రంలోని పున్నటివారిపల్లి గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు పున్నాటి వాసు దేవ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వంకు సవాల్ ఆర్థిక వ్యవస్థ ఉన్న ప్పటికీ చెప్పిన మాట ప్రకారం ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ పెంపు కార్యక్రమం చేపట్టి లబ్ధిదారులకు పెన్షన్ అందజేయడం హర్షిదాయకం ఈ కార్యక్రమంలో నందకిషోర్ పెన్షన్ దారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న యువశక్తి ఫౌండేషన్ సభ్యులు

## రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలింపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని యువశక్తి ఫౌండేషన్ సభ్యులు మానవత్వం చాటుకున్నారు.మంగళవారం మధ్యాహ్నం కురబలకోట మండలం,సర్కారుతోపు వద్ద లారీ- ఆర్టీసీ బస్సు ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు.విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కలిచెట్ల రెడ్డి గణేష్ సంస్థ సభ్యులతో కలిసి ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.ముఖ్యంగా గాయపడ్డ వారిని 108,ఆటోల సహాయంతో జిల్లా సర్వజన బోధనాసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు.ఈ సందర్భంగా రెడ్డి గణేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయన్నారు.గాయపడిన వారి ఆర్తనాదాలు తమను కలిచివేశాయన్నారు.వెంటనే గాయపడిన వారికి తమ సంస్థ సభ్యులు వారిని ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించడం జరిగిందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని ఆయన హితవు పలికారు. ఇందులో ఫౌండేషన్ సభ్యులు శశి, రమేష్, రూపేష్, మోక్షిత్, శివాజీ, ప్రణయ్, వినోద్ పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సుకై పరితపిస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబు

## - టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్



బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : ప్రజా శ్రేయస్సు కోసం పరి తపిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని టిడిపి రాష్ట్ర కార్య నిర్వా హక కార్యదర్శి,స్టేట్ సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ పేర్కొన్నారు. మంగళవారం తంబళ్ల పల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట మండలం వేమిలేటికోట పంచాయతీలోని కొత్త పల్లి నందు, గుమ్మసముద్రం పంచాయతీ బుచ్చిరెడ్డిగారి పల్లి,బడిగులవారి పల్లిలలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం పిలుపు మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులతో ఎస్.ఎం. పర్వీన్ తాజ్ మాట్లాడుతూ ఇబ్బంది లేకుండా ఒకటవ తారీఖున పెన్షన్ అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాని దేనన్నారు. ఆమెతోపాటు స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీలు శ్రీనివాసులు, ఎస్.రామప్ప, మండల ప్రధాన కార్యదర్శి కుమార్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర, బూత్ ఇంచార్జ్ బండి.రమణ,జల్లా రామప్ప, మాజీ సర్పంచ్ కే.గోవిందు, కోదండరాం, పి.నారాయణస్వామి, జనసేన నాయకులు వెంకీ, బండి రవి పాల్గొన్నారు.

# వాడవాడలా పెన్షన్ల పంపిణీ

## ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజక వర్గం లో అన్నిచోట్ల నెల మొదటి రోజులోనే అర్హులైన పేదలందరికీ పెన్షన్లు విజయ వంతంగా పంపిణీ చేస్తున్నామని రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవశ్రీధర్ అన్నారు. సోమవారం రైల్వే కోడూరు మండలంలోని ఉంగరాలనగర్, సెట్టిగుంట ప్రాంతాలలో టిడిపి యువ నాయకులు సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నట్లు అరవ శ్రీధర్ తెలిపారు. ఉమ్మడి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఉమ్మడి ప్రభుత్వానికి తిరుగులేదని వారు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే అర్హులైన వారికి పెన్షన్లు పంపిణీ చేసి అందరికీ అందజేయడంలో తృప్తి నిచ్చిందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉంగరాల బ్రదర్స్, నార్జాల హేమ్ రాజ్, జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ మైండ్స్ రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలని వన్ టౌన్ సిఐ చాంద్ బాషా పేర్కొన్నారు.జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ చాంద్ బాషా మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడాటానికి ముందు ఉండాలని, రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన 38 మంది రక్తదాతలను అభినందించారు. 11 ఏళ్ల నుండి నిర్విరామంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్‌ను శాలువ కప్పి సన్మానించారు. తమ పోలీస్ శాఖ ఎటు వంటి సహకారం కావాలన్నా అందిస్తామని పేర్కొన్నారు.హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ తమ వంతు ప్రయత్నంగా రక్తదాతలను ప్రేరేపిస్తూ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ మదనపల్లి రక్తనిధి కేంద్రాల్లో రక్తం కొరత లేకుండా తమ సంస్థ కృషి చేస్తుందని, దేశ వ్యాప్తంగా రక్తదాతలుగా నమోదు అవ్వడానికి గూగుల్ ప్లే స్టోరులో హెల్పింగ్ మైండ్స్ సొసైటీ యాప్ కూడా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ బ్లడ్ బ్యాంక్ బాలచంద్ర నాయుడు, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు నంద్యాల హరికృష్ణ, కిరణ్, దినకర్, రమేష్, భాను, గుణ, ఇర్ఫాన్, అనిరుధ్, అంజద్, రియాజ్ పాల్గొన్నారు.

# అన్నమాచార్య యూనివర్సిటీలో గాంధీ జయంతి వేడుకలు



రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమాచార్య యూని వర్సిటీ, రాజంపేట నందు మంగళవారం మన జాతిపిత భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టిన మహోన్నతి వ్యక్తి. మహాత్మగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మహాత్ముడు ఇచ్చిన జీవన సూత్రాలు, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం. అలాంటి వ్యక్తిని స్మరించుకుంటూ టచ్ స్టోన్ విభాగం వారు యూనివర్సిటీ విద్యార్థులకు మహాత్ముని జీవన విధానం గొప్ప ఆలోచనలు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ బహుమతులను అంద జేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ మహాత్మ గాంధీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని వారు తన జీవితాన్ని జాతికి అంకితం చేశారని కొనియాడారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ మాట్లాడుతూ గాంధీజీ అహింస అనే మార్గాన్ని బలమైన ఆయుధంగా చేసుకొని బ్రిటీష్ వారిని భారత దేశం నుంచి వెల్లగొట్టారన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జునావు, హెచ్అండ్ఎస్ విభాగాధిపతి డాక్టర్ బి బాలనాగేంద్ర ప్రసాద్, టచ్ స్టోన్ కో-ఆర్డినేటర్ విజయ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాభావంతో వేరుశనగ పంటను తొలగిస్తున్న రైతులు



ములకలచెరువు, మేజర్ న్యూస్ ములకల చెరువు మండలం గాలేటి వారి పల్లి కి చెందిన విడగొట్టి కృష్ణప్ప పొలంలో పంటను తొలగిస్తున్న రైతు కూలీలు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ బాధను ఆలకించి ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు

# ప్రారంభానికి ముస్తాబైన డి.జె.లండన్ బ్రిడ్జ్ ఎగ్జిబిషన్

## - రేపు ఎమ్మెల్యే జహా చేతుల మీదుగా ప్రారంభం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణం కదిరి రోడ్డు టిప్పు సుల్తాన్ గ్రౌండ్లో దేశంలోనే అతి పెద్ద ఎగ్జిబిషన్లలో ఒక్కటిగా పేరొందిన డి.జె.లండన్ బ్రిడ్జ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.బెంగళూరు,బొంబాయి,పూనే తదితర నగరాలతో పాటు తెలుగు రాష్ట్రాలలోని పలుచోట్ల ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఎగ్జిబిషన్ ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. మదనపల్లె ప్రజలను ఆహ్లాదపరిచే విధంగా గతంలో ఎప్పుడు చూడని విధంగా ఎగ్జిబిషన్లనో వింతలు, విశేషాలు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఎగ్జిబిషన్లో ఆకట్టుకునే విధంగా యూరోపియన్ సిటీ, ఈజిప్టు, గ్రీస్, బ్రిటన్, రష్యన్ రాచరికపు మ్యూజియం ఏర్పాటు చేశారు.40 రకాల అమ్యూజ మెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.సౌత్ ఇండియాలోనే పెద్దదైన 26 బకెట్లు కలిగిన జాయింట్ వీల్ పిల్లలు, పెద్దలను ఆకట్టుకుంటుంది. 30 అడుగుల లోతైన బావిలో వంద కిలో మీటర్ల స్పీడ్తో ఒకేసారి రెండుకార్లు, రెండు మోటార్ సైకిల్స్ డ్రైవింగ్ విన్యాసం అద్భుతంగా ఉంటుంది.జంబో సైజ్ టోరా, టోరా ఆకట్టుకునే విధంగా ఉంటుంది. పిల్లల కోసం 3 రకాలైన మిని ట్రైన్,వాటర్ బోట్స్, డ్రాగన్ ట్రెయిన్ విడిచి వెళ్ళారు. భారతదేశంలోని అన్ని రకాల చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకాలు చూప రులను విశేషంగా ఆకర్షిస్తాయని వెల్లడించారు. రుచికరమైన వివిధ రకాల తినుబండారాలు 200 వెరైటీలలో లభిస్తాయి.

## చెకుముకి పోటీలలో ప్రత్యూషకి మొదటి స్థానం



పుల్లంపేట, మేజర్ న్యూస్ మండల స్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్లో విన్నర్స్ గా ప్రథమ బహుమతి శ్రీ ప్రత్యూష హై స్కూల్, పుల్లంపేట విద్యార్థుల జట్టు (బి.కరిష్మా. 10వ తరగతి, జి.శివ విశాల్. 9వ తరగతి, కే.లాస్య, 8వ తరగతి) గెలుపొందారు. రెండవ బహుమతి శాంతినికేతన్ హై స్కూల్ చెందిన విద్యార్థులు, మూడవ బహుమతిని శ్రీ శివ పార్వతి హైస్కూల్ విద్యార్థులు గెలుచుకున్నారు. ఈ బహుమతులను స్థానిక ఓరియంటల్ హై స్కూల్లో జరిగిన ఒక కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి జి చక్రధర్ రాజు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్లు వరదారెడ్డి, సుబ్బ నరసింహులు ఉపాధ్యాయులు రాజయ్య పాల్గొన్నారు.

# వరద బాధితులకు ప్రత్యూష విద్యార్థుల సాయం



పుల్లంపేట, మేజర్ న్యూస్ విజయవాడ వరద బాధితుల సహాయార్థం శ్రీ ప్రత్యూష హై స్కూల్, పుల్లంపేట విద్యార్థులు ఈరోజు చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ కు మండల విద్యాశాఖ అధికారి జి.చక్రధర్ రాజు గారి చేతుల మీదుగా 52,350 రూపాయలకు డిడి తీసి అమరావతికి పంపించారు. ఇంత మొత్తంలో ఫండ్ కలెక్ట్ చేయడం పట్ల చక్రధర్ రాజు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్ రాజశేఖర్, హెడ్మాస్టర్ నరసిం హులు, ఇన్చార్జిలు రవీంద్రబాబు, రాధ, జ్యోతి, బాలాజీ ఎంఐఎస్ కోఆర్డినేటర్ శివప్రసాద్ ఎస్టియు జిల్లా నాయకులు నరేంద్రనాథ్ సి.ఆర్.పి లక్ష్మీ, మునెమ్మ, ధర్మేంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగునీటి పరిష్కారానికి కృషి

## తాగునీటి బోర్లను ప్రారంభించిన మంత్రి మండిపల్లి



సంబేపల్లి, మేజర్ న్యూస్ : సంబేపల్లి మండలం రెడ్డివారి పల్లి గ్రామ సీఎం కొత్తపల్లి దేవపట్ల గ్రామం కట్టిగుత్తిపల్లి లలో మంగళవారం తాగునీటి బోర్లను రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. సీఎం కొత్తపల్లి కట్టిగుత్తిపల్లి గ్రామాలలో తాగునీటి కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగు తోంది. అంతకుముందు వర్షాలు పడనప్పటి నుంచి సదర్ గ్రామాలలో నీటి ఎద్దడి నెలకొనడంతో అక్కడ నీటి సరఫరా జరుగుతోంది. ఆ గ్రామాలకు ఎలాంటి నీటి వనరులు లేవు. గతంలో ఉన్న బోర్లు ఎండిపోవడం జరిగింది. తాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడు తున్న గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి సీఎం కొత్త పల్లి కట్టిగుత్తిపల్లెలలో తాగునీటి బోర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. దీనికి ఒక శాశ్వత పరిష్కారం చూపే ఉద్దేశంతో మంత్రి స్వయంగా చొరవ తీసుకొని నూతన బోర్లు వేయించడం జరిగింది. సదరు బోర్లను మంగళవారం అధికారు లతో కలిసి మంత్రి ప్రారంభించారు. తమ గ్రామాలకు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి ఈ సందర్భంగా గ్రామస్తులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఇంచార్జ్ ఈఓపిఆర్డి సునీల్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ, మండలనాయకులు నర్సారెడ్డి, నాగేశ్వర్ నాయుడు, మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనతో రాష్ట్ర ప్రజలకు భరోసా



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అద్భుత పాలనతో రాష్ట్ర ప్రజలకు భరోసానిస్తున్నారని టిడిపి నాయ కులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) స్పష్టం చేశారు. మంగళ వారం మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా సూచనలు మేరకు 14వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేపట్టారు.ఇందులో భాగంగా ప్రతి లబ్ధిదారుడికి నేరుగా వారి ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేశారు.ఈ సందర్భంగా నాగూర్ వలి చంద్రబాబు నాయుడు పాలనకి జనం నీరాజనం పలుకు తున్నా ల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలకు సహాయ, సహకారాలు అందించి వారికి కొండంత ధైర్యం ఇచ్చారన్నారు. ఇదే ఆయన సమర్థ పాలనకు నిదర్శనమని కొనియాడారు.సూపర్ సిక్స్ పథకాలలో కొన్నింటికి శ్రీకారం చుట్టామని, మున్ముందు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు అండగా నిలుస్తా మన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల చేత వార్డు పరిధిలో పిచ్చిమొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయించడం జరిగిందని, వార్డు ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

## అన్నమయ్య జిల్లాకు స్వచ్ఛతాహి సేవ అవార్డు

### కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి,మేజర్ న్యూస్ : స్వచ్ఛతాహి సేవ కార్య క్రమంలో ఉత్తమ పనితీరుతో మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు స్వచ్ఛతా హి సేవ – 2024 గ్రామీణ విభాగంలో, సఫాయి మిత్ర సురక్ష కాంపోనెంట్లో అన్నమయ్య జిల్లా ఉత్తమ అవార్డు పొందిం దని కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డును అన్నమయ్య జిల్లా తరపున జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి, అక్టోబర్ రెండవ తారీఖున మచిలీపట్నంలో జరగబోయే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా కలెక్టర్ తరపున అందుకుంటారని ఆయన తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన సంయుక్త కలెక్టర్, జిల్లా పంచా యతీ అధికారి, సిపిఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఈవోపీఆర్ అండ్ఆర్డి, పంచాయతీ సెక్రటరీలు, సఫాయి మిత్రాలు, ఆరోగ్యశాఖ సిబ్బందికి ఈ సందర్భంగా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసరుకు డాక్టరేట్ ప్రదానం



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లి సమీపంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న కే.గిరిధర్కు తమిళనాడులోని అన్నా మలై యూనివర్సిటీ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము నుంచి పీహెచ్డీ పట్టా లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళ వారం ఆయన మాట్లాడుతూ (ఎనాలిసిస్ ఆఫ్ ఇంప్రూవ్డ్ మోడల్స్ ఫర్ ఎనర్జీ ఎఫిషియెంట్ రౌటింగ్ ఇన్ వానెట్ యూసింగ్ హైబ్రిడ్ మేతహేరిస్టిక్ ఆప్టిమైజేషన్ అల్గోరిథమ్స్)పై అక్కడే పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అన్బు అనంత్.సి పర్యవేక్షణలో చేసిన పరిశోధన నుగాను డాక్టరేట్ అందించినట్లు ఆయన అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ కే.గిరిధర్ను కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ దినేష్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏపీఎం రవికుమార్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలో వెలుగు కార్యాలయంలో ఏపీఎంగా పనిచేస్తూ ఇటీవలే చిట్వేలు మండలానికి బదిలీ అయిన ఏపిఎం ఎం. రవికుమార్ రెండు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్తో అమర రాజా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నట్లు సంబంధిత వెలుగు కార్యాలయ సిబ్బంది తెలిపారు. అందరితో కలిసి మెలిసి ఉండే చక్కటి మృదు స్వభావం కలిగిన రవికుమార్ ఆసుపత్రి పాలు కావడం అత్యంత బాధాకరమైన విషయం అని సిబ్బంది ఆవేదన వెలుబుచ్చారు. విధుల్లో మంచి మనసున్న అధికారిగా మహిళలు కొనియాడ పద్దారు. ఆయన త్వరగా కోలుకోవాలని వెలుగు సిబ్బంది ప్రార్థనలు చేస్తున్నామన్నారు.

## పింఛన్లు జాతరగా కొనసాగుతుంది

### యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: శెట్టిగుంట గ్రామంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ల సొమ్మును పంపిణీ చేసి ఈ సందర్భంగా అవ్వా తాతలు వితంతువులు వైకల్యం ఉన్న వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను విచారించి పింఛన్ సొమ్మును అందజేసి నేరుగా తమ ఇంటి వద్దకే స్వయంగా రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ శ్రీ ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ వచ్చి పింఛన్ అందజేయడంతో లబ్ధి దారులు ఉబ్బి తబ్బిబవడంతో పాటు. ప్రభుత్వం తమకు భరోసాగా నిలుస్తోందని, పింఛన్ సొమ్ముతో గౌరవప్రదమైన జీవితాన్ని పొందగలుగుతామని, ఇది మంచి ప్రభుత్వమని తమసంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ముక్కాసాయి వికాస్ రెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పింఛను మొత్తాన్ని పెంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తు న్నారని చెప్పారు. ముఖ్యంగా వృద్ధులు, బలహీనులు, వితంతు వులు వైకల్యం ఉన్నవారు వారి కష్టాలను తీర్చడానికి, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. ఈ బృహత్తర కార్యక్రమ లక్ష్యాన్ని సాధించ చేందుకు ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి ఏప్రిల్ 2024 నుంచి అమలు చేస్తున్నామన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలకుకు పెంచారని, పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు పింఛను, కిడ్నీ తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10వేలు పింఛను ప్రభుత్వం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా ముందస్తు దసరా వేడుకలు



వేంపల్లె,మేజర్‌న్యూస్: స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వివిధ ప్రాంతీయ సంప్రదాయాల నృత్యాలు, పాటలు, అనేక రకాల ప్రదర్శనలతో ఉత్సాహంగా మారింది. కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ దసరా అనేది చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని, దుర్గ మాతకు పూజలు చేసి, జీవితంలో ధర్మం పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. డైరెక్టర్లు బి.చైతన్ రెడ్డి, బి.చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైన్స్ పట్ల ఆశక్తిని కలిగి ఉండాలి

### ఎంఇఓ స్టాలిన్ ఐజాక్

### చెకుముకి సైన్స్ పోటీల్లో విజేతలకు మెమోంటో



వేంపల్లె, మేజర్‌న్యూస్: సైన్స్ పట్ల ప్రతి విద్యార్థి ఆశక్తిని కలిగి ఉండాలని ఎంఇఓ-2 స్టాలిన్ ఐజాక్ అన్నారు. మంగళవారం సమగ్రశిక్ష, జనవిజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల నందు మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా మొత్తం 18 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల మొదటి ప్రైజ్ సాధించినట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సి.శ్రీనివాసులు, మండల శాఖ అధ్యక్షుడు పి. కేశవులు తెలిపారు. అలాగే రెండో ప్రైజ్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, మూడో ప్రైజ్ జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల సాధించాయన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో మొదటి ప్రైజ్ స్వామి వివేకానంద, ద్వితీయ, తృతీయ ప్రైజ్ విన్నర్లు గా శ్రీచైతన్య లు నిలిచినట్లు వెల్లడించారు. అనంతరం విజేతలుగా నిలిచిన జట్లకు మెమోంటో, మెడల్స్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు పంపిణీ



ఖాజీపేట మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట మండల స్థాయిలో జరిగిన. చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో. రెయిన్బో స్కూలు. వి ద్యార్థులు మండల స్థాయిలో మొదటి బహుమతి గెలుపొందడం జరిగింది. మొదటి స్థానంలో విజయం సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి నాగ స్వర్ణలత చేతుల మీదుగా బహుమతులు విద్యార్థులకు అందజేశారు ఈ పోటీలలో రెయిన్బో స్కూల్‌కు చెందిన మా విద్యార్థులు . యస్.నిఖత్ ఫాతిమా పి.స్వప్న యస్.క్యాడీస్య ముగ్గురు 34/40 విద్యార్థులు మార్కులు సాధించడం జరిగింది. మండల స్థాయిలో విజయం సాధించిన రెయిన్బో విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులను. రెయిన్బో విద్యా సంస్థల కరస్పాండెంట్. డాక్టర్ తవ్వ సుధాకర్ రెడ్డి సందర్భంగా వారిని అభినందించారు.

# రక్తదానం చేయటం ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరం

### డిప్యూటీ డిఎంహెచ్ఓ శాంతి కల



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఈరోజు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శాంతి కల మాట్లాడుతూ రక్తదానం చేయటం ఎంతో మంచిదని చెప్పినారు అలాగే మెడికల్ సూపర్ రఫిక్ పాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కొరకు రక్తం దానం చేయటం వల్ల ప్రాణం కాపాడవచ్చు అని చెప్పినారు. అలాగే డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరినారు, అలాగే ఐసీటీసీ కౌన్సిలర్ ఈ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసేటప్పుడు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని చెప్పినారు అలాగే అనేకమంది రక్తదాన శిబిరంలో పాల్గొని వారి యొక్క అమూల్యమైన రక్తాన్ని దానం చేశారు ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ నెల్సన్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నామని చెప్పినారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది మరియు బైరెడ్డి భాస్కర్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో అట్లూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్నారు విద్యాపరంగా మండల, డివిజన్ జిల్లాస్థాయి పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తూ ఇటీ వల జిల్లా విద్యాశాఖ నిర్వహించిన విద్యాదర్శిని టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభను కనబరిచి అర్హత సాధించారు. మండల స్థాయి చెకుముకి టాలెం ట్ టెస్ట్‌లో మూడవ స్థానాన్ని విద్యార్థులు సాధించారు. అలాగే క్రీడలలో ఎస్‌జిఎఫ్ మండల స్థాయి పోటీలలో అండర్ 14, 17 బాలురు, బాలికల కబడ్డీ లో అండర్ 14 అండర్ 17 వాలీబాల్ పోటీలలో ప్రథమ స్థానం సాధించారు. అలాగే రాష్ట్ర స్థాయి లో జరిగే క్రీడల ఎంపిక కోసం సోమవారము రాయచోటిలో జరిగిన బేస్బాల్ అండర్ 14, 17 ఎస్జిఎఫ్ జట్ల ఎంపికలలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లకు పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఈరి రామ్ చరణ్, పదవ తరగతి చదువుతున్న ఎస్ విష్ణువర్ధన్‌లు ఎంపికయ్యారు రాష్ట్ర స్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కన బరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశ్వర్థరెడ్డి, పిఈటి మాస్టర్ రమేష్ యాదవ్, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ విద్యా ర్థులను అభినందించారు.

# చెకుముకి పోటీల్లో మొదటి విజేత వరుణ్ హై స్కూల్ విద్యార్థులు

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని స్థానిక వేమారెడ్డి సత్రంలో చెకుముకి మండల స్థాయి పరీక్షలను నిర్వహించారు. సమాజంలో మూఢనమ్మకాలను నిర్మూలించడమే జన విజ్ఞాన వేదిక ప్రధాన ఆశయమని వక్తలు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల నుండి విద్యార్థులు ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు. ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థులను గ్రూపు గా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇందులో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. మొదటి విజేతలు వరుణ్ హై స్కూల్ నుండి ఎల్.శరణ్య, ఏ.శిల్ప, ఈ. వరుణ్ సందేశ్ లు, రెండవ విజేతలు దీప్తి హై స్కూల్ నుండి ఎస్ ప్రశాంతి, జి మోక్ష, జి కీర్తన్‌లు, మూడవ విజేతలు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల న్యూ స్కూల్ రాజేంద్ర, కార్తీక్, వి. నరసింహ, పూర్వ ఉపాధ్యాయులు చింత రామి రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి, గురుకుల పాఠశాల అధ్యాపకులు బొల్లు రామ్మోహన్ పెద్దలు అంకిరెడ్డిపల్లె ఓబుల్ రెడ్డి, రాయపు రెడ్డి లక్ష్మీ నరసింహారెడ్డి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్ ల చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నం, వసంత కుమారి, ప్రణయ్, ఓబుళపతి, చిట్టి బాబు, జన విజ్ఞాన వేదిక మండల కార్యకర్తలు ఓబులేష్, రవి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి మండల స్థాయి పోటీలో లింగాల హైస్కూల్ విద్యార్థులు



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని ఎగువలింగాల జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో లింగాల హైస్కూలో చెకుముకి మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థులు ప్రథమ స్థానం, పెద్ద కుడాల హైస్కూల్ విద్యార్థులు రెండవ స్థానం, పార్నపల్లి హైస్కూల్ విద్యార్థులు మూడవ స్థానం సాధించడం జరిగింది. విజేతలకు హై స్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్ ఇతర ఉపాధ్యాయులు మెరిట్ సర్టిఫికెట్లను, మెడల్స్, మెమొంటోలు అందించారు. మండల స్థాయి విజేతలు అక్టోబర్ 27న జరిగే జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు అర్హత సాధించినట్లు, ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి, ఉపాధ్యాయునికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ రఘునాథరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల హైస్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్, పెద్ద కూడాల వ్యాయామ ఉపాధ్యాయులు దేవుడు, పార్నపల్లె ఉపాధ్యాయులు ఓబుల రెడ్డి, లింగాల ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, రమేష్ రెడ్డి,రఘునాథరెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం విశిష్టతకు భంగం కలిగించవద్దు

### ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు తయారీలో నిజం నిర్ధారణ లేకుండా ఆరోపణలు చేయడం తగదు ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన, తిరుమల తిరుపతి దేవస్థానం కల్తీ లడ్డు పై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మీద అసత్య ఆరోపణలు చేయడం ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సరికాదని తెలియజేశారు, . మంగళవారం పట్టణంలోని స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమల లడ్డులో కల్తీ జరిగిందని చెప్పడం కేవలం రాజకీయ కుట్రేనని దశాబ్దాల రాజకీయ అనుభవం మరియు 4 సార్లు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన చంద్రబాబు నాయుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని ఇది చాలా బాధా కరమైన విషయమని రామసుబ్బా రెడ్డి తెలిపారు.తిరుమల లడ్డులో పంది కొవ్వు, వెజిటబుల్ నూనెలు కలిపి తయారుచేస్తున్నారని చెప్పడం వల్ల ప్రపంచంలో ఉండే వెంకటేశ్వర స్వామి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇది కేవలం రాజకీయ కుట్ర మాత్రమే అని, ఇందులో ఏమాత్రం నిజం లేదన్నారు. వందల ఏళ్లుగా జరుగుతున్న తిరుమల లడ్డు తయారీలో ఎప్పుడు లేని దారుణమైన అపవాదులు రావడం బాధాకరమన్నారు. ఒకటికి 3 సార్లు తిరుమల లడ్డు తయారీకి వచ్చే నెయ్యిని పరీక్షించిన తర్వాతే లడ్డు తయారీ కేంద్రానికితరలిస్తారని ఇలాంటి పటిష్ట వ్యవస్థ కలిగిన తిరుమల లడ్డు తయారీపై కల్తీ జరిగిందని, తిరుమల లడ్డు కల్తీ జరిగిందని చెప్పడం పై భారత అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించడంతో ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పవిత్ర తిరుమల లడ్డు వివాదం పై చేసిన వ్యాఖ్యలు చంద్రబాబు నాయుడు వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏదైనా మాట చెప్పేటప్పటికి ఒకటికి 10 సార్లు విచారించాలని ఎంతో పవిత్రత కలిగిన తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డులో కల్తీ జరిగిందని చెబితే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ సీనియర్ నాయకులు పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి, ఉప్పలపాడు శ్రీనివాసులరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# మండల స్థాయి చెకుముకి పరీక్ష విజయవంతం



కలసపాడు, మేజర్‌న్యూస్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్సు ప్రతిభా పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు కాశి నాయన మండల జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ జీవీ చంద్రశేఖరు ఆచారి తెలిపారు. మంగళవారం కాశినాయన మండలంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలకు చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్షను నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు వారు తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించేందుకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుటకు ఈ పరీక్షలను నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ పరీక్షలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారని వారు తెలిపారు.ఎనిమిది, తొమ్మిది,పది తరగతుల విద్యార్థులు పాల్గొన్న ఈ పరీక్షలలో విజేతలు నర్సాపురం మోడల్ హైస్కూల్ మరియు జూనియర్ కాలేజ్ ప్రథమ బహుమతి, నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి, వరికుంట్ల కస్తూర్బా గాంధీ పాఠశాల తృతీయ స్థానాలలో నిలిచిన వారికి సర్టిఫికెట్లు, మెమోంటోలు,మెడల్స్ ను నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండిశెట్టి మరియు వారి అధ్యాప బృందం కోడిగుడ్లపాడు పాఠశాల అధ్యాపక బృందమైన ఇబ్రహీం ప్రధానం చేయడం జరిగింది . అదే విధంగా మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారికి జిల్లా స్థాయిలో అక్టోబర్ 27న పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఈ పరీక్షల విజయవంతానికి సహకరించిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, సైన్స్ ఉపాధ్యాయులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# ముద్దనూరు ఎక్సైజ్ స్టేషన్ సీ.ఐ.గా విన్నీలత



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సిఐగా విన్నీలత బాధ్యతలు స్వీకరించారు. గతంలో కర్నూలు జిల్లా, ఆదోనిలో సీ.ఐ.గా బాధ్యతలను నిర్వహించి ప్రస్తుతం బదిలీపై ముద్దనూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిఐగా సోమవారం బాధ్య తలను స్వీకరించినట్లు తెలిపారు. మరో ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్‌గా ఇక్కడ బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, సీ.ఐ. విన్నీలత వివరించారు. విధి నిర్వహణలో ప్రజల తమకు సహకారం అందించాలని కోరారు.

# విజేత నివేదితా హైస్కూలు విద్యార్థులకు షీల్డ్స్, మెడల్స్



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల ప్రైవేటు స్కూల్ విభాగములో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ విజేత నివేదితా హైస్కూలు విద్యార్థులకు షీల్డ్స్, మెడల్స్,సర్టిఫికెట్స్ అందచేస్తున్న అహోబిలపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, యం.ఇ.ఓ శ్రీనివాసరెడ్డి, య. ఇ.ఓ. చంద్రశేఖర్ రావు, పులివెందుల జే.వి.వి భాద్యులు నాగేంద్ర, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి వ్యక్తి బాధ్యత

### ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి




మైదుకూరు, మేజర్‌న్యూస్: స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి అధ్యక్షతన స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచిత అనే కార్యక్రమంలో చివరి రోజుల్లో భాగంగా ఇందిరమ్మ కాలనీ నందు గల రామాలయం మరియు ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాలను ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలం టీర్స్, అధ్యాపకులు శుభ్రం చేయడం జరిగింది. గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను శుభ్రం చేయుట ఎంత ముఖ్యమో, శుభ్రంగా ఉన్న పరిసరాలను చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థాలను పొడి చెత్త తడి చెత్త ఇలా విభజించి, నిర్దేశించిన ప్రదేశాలలోనే పడేస్తూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వాళ్ళింటిర్లు, వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, ఆర్ఆర్సి కోఆర్డినేటర్ అయ్యవారు రెడ్డి నరసింహారావు శశికాంత్ రెడ్డి సుబ్బరాయుడు, అనురాధ లక్ష్మి, చెన్న రాయుడు, శివ కేశవ తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పండ్ల తోటలు కూరగాయలు సాగు చేసి అధిక లాభాలు పొందాలి

### జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎస్ఎస్ వి. సుభాషిని



చెన్నూరు మేజర్ న్యూస్ : పండ్ల తోటలు,కూరగాయల పంటలు సాగు చేసి అధిక లాభాన్ని పొందాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎస్ఎస్ వి. సుభాషిని అన్నారు. మండలంలోని కనపర్తి చెన్నూరు-3 రైతు సేవా కేంద్రాల పరిధిలో మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వరి తోపాటు టమోటా కూరగాయలు,పండ్ల తోటలు వంటివి సాగుచేసి అధిక లాభాలు పొందాలన్నారు.అలాగే రైతులు గ్రూపులుగా ఏర్పడి కలెక్షన్ సెంటర్లు పెట్టుకుని మార్కెటింగ్ చేసుకోవచ్చన్నారు.అనంతరం వ్యవసాయ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ రైతులు వరిలో పై పాటుగా కాంప్లెక్స్ ఎరువు(పాస్పెట్) వాడకూడదని వీటిని దుక్కిలోనే వాడాలని తెలిపారు. యూరియా, పొటాష్ ఎరువులు వంటి సూటి ఎరువులను మాత్రమే పై పాటుగా వేసుకోవాలని తెలిపారు.అనంతరం హార్టికల్చర్ అధికారి జ్యోతిర్మయి మాట్లాడుతూ 20 సంవత్సరాలు మించిన మామిడి తోటలను కత్తిరింపులు (టాపింగ్) చేయాలనుకుంటే రైతుకు 15000 రూపాయలు నగదు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇరిగేషన్ అధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పసుపు వంటి పంటలలో 90% రాయితీతో పెట్టుకొని తక్కువ నీటి ఖర్చుతో అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ,వ్యవసాయ సహాయకులు చరణ్ కుమార్ రెడ్డి,యు.సృజన,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలి

### ముత్యాల ప్రసాదరావు డిమాండ్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : బద్వేల్ డివిజన్‌లో పోరుమామిళ్ల, బి కోడూరు, బ్రహ్మంగారి మఠం, గోపవరం, శ్రీ అవధూత కాశినాయన, కలసపాడు మండలాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు భూ సమస్యలు అత్యధికంగా ఉన్నాయని, వారికి సరైన న్యాయం జరగడం లేదని అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నను వారి భూ సమస్యలు తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి భూ సమస్యలపై చొరవ తీసుకొని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. బాధితుల తరపున వారి సమస్యలను పరిష్కరించుటకు త్వరలో ఎస్సీ కమిషన్ చైర్మన్ మరియు మానవ హక్కు కమిషన్‌లకు ఫిర్యాదు చేసి బాధితుల భూ సమస్యలు పరిష్కరించే విధంగా న్యాయం చేయాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కో కన్వీనర్. పుల్లూరు ఖాజావలి, జిల్లా కోఆర్డినేటర్. గంప శ్రీనివాసులు, బద్వేల్ కోఆర్డినేటర్. బొజ్జ రామ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ చాకచక్రంతో తప్పిన పెను ప్రమాదం

### స్వల్ప గాయాలతో బయటపడిన విద్యార్థులు



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం పట్టణంలోని ప్రగతి ప్రైవేటు పాఠశాల బస్సు టైర్ రాడ్ ఎండ్ ఊడిపోవడంతో డ్రైవర్ చాకచక్యంగా చెట్టుకు తగిలించి ప్రమాదాన్ని నివారించారు. ఈ సంఘటనలో పిల్లలకు స్వల్ప గాయాలు కాగా, డ్రైవర్ బస్సు సీట్ లో ఇరుక్కోవడంతో జెసిబి సహాయంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది బయటకు తీశారు. డ్రైవర్ ను 108 అంబులెన్స్ లో హాస్పిటల్ కు తరలించారు. కమలాపురం పట్టణంలోని ప్రగతి ప్రైవేట్ పాఠశాల యొక్క బస్సు రోజు మాదిరి పల్లెలకు పోయి పిల్లలను ఎక్కించుకొని స్కూలుకు వస్తుండగా మంగళవారం జంగంపల్లి సమీపంలోనీకు రాగానే బస్సు టైర్ రాడ్ ఎండ్ ఊడిపోవడంతో అది గమనించిన డ్రైవర్ చాకచక్కంగా రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టుకు ఢీకొనడంతో పెను ప్రమాదం తప్పింది బస్సు కొంచెం ముందుకెళ్లిన దాదాపు పది అడుగుల గోతిలో పడి పెను ప్రమాదమే జరిగేది అదృష్టవశాత్తు స్కూల్ పిల్లలకు స్వల్ప గాయాలు కాగా డ్రైవరు క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. పోలీసులు ఫైర్ సిబ్బంది 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్ను జెసిబి సహాయంతో బయటకు తీసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టైం అయిపోయిన స్కూల్ బస్సులను తిప్పుతూ స్కూల్ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ విద్యతో వ్యాపారం చేస్తూ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి వాటిపై దృష్టి పెట్టి సంబంధిత అధికారులు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

# ముద్దనూరులో ముగ్గురికి డెంగ్యూ లక్షణాలు

ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు ఒకటవ సచివాలయం పరిధిలోని ముగ్గురికి డెంగ్యూ జ్వర లక్షణాలు ఉన్నట్లు, గుర్తించడం జరిగిందని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కరిష్మా తెలిపారు. ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పరీక్ష చేయగా డెంగ్యూ లక్షణాలున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మెరుగైన వైద్యం కోసం వీరిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించినట్లు తెలిపారు.దీనికి సంబంధించి పరిశుభ్రత చర్యల కోసము ముద్దనూరు ఎంపీడీవో కు సమాచారాన్ని అందించినట్లు వివరించారు ఈ విషయమై, ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి తక్షణమే స్పందించి పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని ముదునూరు గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలియపరచినట్లు ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి తెలిపారు.

# భారతీయుల్లో విద్యావ్యాప్తికి అనిబిసెంట్ సేవలు అమోఘం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : డాక్టర్ అనిబిసెంట్ 178వ జయంతిని కళాశాల పూర్వ విద్యార్థుల ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం ఆమె పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక బిసెంట్ సర్కిల్ నందు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శత సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన బీటీ కళాశాలను స్థాపించిన డాక్టర్ అనిబిసెంట్ జయంతి నిర్వ హించుకోవడం గర్వంగా ఉందన్నారు. ఆమె ఆశయాలను గుర్తుచేసుకొని కళాశాల ప్రతిష్టను మరింత పెంచేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఎంతో మంది మేధావులు, ప్రముఖులు బీటీ కళాశాలలో విద్యనభ్య సించి దేశ నలుమూలల ఉన్నత పదవులను అలంకరించడం జరిగిందని గుర్తు చేశారు.అలాంటి కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మిట్స్ రవి, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, వేణుగోపాల్, డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, సుబ్రహ్మణ్యం, ఫణికర్ రెడ్డి, సుధాకర్, సాయి, శివ, మల్లికార్జున, గిరిధర్‌రావు, నాగేంద్ర పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తల సలహాలు పాటించండి

## వ్యవసాయ అధికారి సుధాకర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలో ఉన్న వ్యవ సాయ రైతులు శాస్త్రవేత్తల సలహాలను పాటించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను పొందేందుకు రైతులు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోడూరు వ్యవసాయ అధికారి సుధాకర్ తెలి పారు. సోమవారం రైల్వేకోడూరు మండలంలోని కే బుడుగుంట పల్లి, ఉర్లగడ్డ పోడు గ్రామీణ ప్రాంతాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్క వ్యవసాయ రైతు పండించిన పంటలకు చీడ, పీడలు వస్తే తప్పక వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలను సంప్రదించి చక్కటి పంటలను పండించుకోవచ్చని అన్నారు. అధిక దిగుబడి సాధించే విధంగా కృషి చేయాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతు లందరినీ అవగాహన కలిగి ఉండే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ సైంటిస్ట్ శ్రీధర్ మాట్లా డుతూ అరటి, బొప్పాయి, మామిడిలో అధిక దిగుబడులు సాధించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి భాస్కర్, విహెచ్ఎ అంజలి, దినేష్, పశుసంవర్ధక శాఖ, మార్కెట్ సిబ్బంది తోపాటు కే బుడుగుంటుపల్లి సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# బోటిమీదపల్లిలో పెన్షన్ పంపిణీ



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండల పరిధిలోని బోటిమీద పల్లి రాము నందు సర్పంచ్ వెంకటయ్య పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాట తప్పకుండా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రూపనంద రెడ్డి నాయకత్వంలో ఆయన సూచనల మేరకు ప్రజల్లో ఉండాలని ప్రజలతో మమేకమై ఉండాలని పెన్షన్ కార్యక్రమంలో పాల్గొనడం మరింత ప్రజలకు దగ్గర చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ప్రమీల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సాయిలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

## ముఖ్య అతిథిగా డి. జి. రామమూర్తి మోటివేషనల్ స్పీకర్ మరియు మిమిక్రీ ఆర్టిస్ట్







రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే ఫీస్తా వేడుకలను మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటివేషనల్ స్పీకర్ మరియు మిమిక్రీ ఆర్టిస్ట్ డి. జి. రామమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చక్కటి ప్రణాళికను సిద్ధం చేసుకుని ఇంజనీరింగ్ మరియు మేనేజ్మెంట్ విద్యను అభ్యసించాలన్నారు. తద్వారా అనుకున్న లక్ష్యాన్ని అధిరోహించి తల్లిదండ్రుల, అధ్యాపకుల కీర్తిని ఇను మడింపజేసి, సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు దేశ సంపద యువత అని విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి దేశ నిర్మాణానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంలో సాంకేతిక కళాశాలను స్థాపించి పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంలో 24 సంవత్సరాల నుండి యూనివర్సిటీ పరిధిలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూ ఎందరో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిం చిన ఘనత శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలకు దక్కుతుందని అభి ప్రాయ పడ్డారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, చదువు తున్న కళాశాలను మర్చిపోకూడదని పాఠాలు బోధించే ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి జీవి తంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో కంప్యూ టర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగముల నుండి అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినులు అభినందిస్తూ బహుమతులను బహుకరించారు. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఎంబీఏ విభాగాల యందు యూని వర్సిటీ పరీక్షల ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



సంబేపల్లి, మేజర్ న్యూస్: విద్యార్థులకు ఆటలు ఆరోగ్యంతో పాటు మనో వికాసాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పరికరాల పంపిణీ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ పిల్లలకు నిత్యం కనీసం ఒక అరగంట నుంచి గంట పాటైన ఆటలు ఆడించాలన్నారు. ప్రస్తుతం ప్రతి పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యం అలవడుతుందన్నారు. క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. రాయచోటిలో క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయడమే కాకుండా ఇండోర్ గేమ్స్ సదుపాయాలను కల్పిస్తామన్నారు. సంబేపల్లి నివాసి ఎన్ఆర్ఐ భూషణం శశివర్మ లక్ష రూపాయల విలువ గల క్రీడా వస్తువులను సంబేపల్లి పాఠశాలకు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. దాతలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కూడా తాము పెరిగి పెద్దయిన తర్వాత సమాజం కోసం కొంచెం పాటుపడాలన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు పొందిన దేవప్రసాదరెడ్డిని శాలువతో సత్కరించారు. ఏకలవ్య ఫౌండేషన్, చెకుముకి, స్వర్ణాంధ్ర విజన్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మండల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ లు నాగేశ్వర నాయుడు, శశిధర్ రెడ్డి, గోపాల్, ఓబిసి మోర్చా డిస్టిక్ ప్రెసిడెంట్ రేపన శివప్రసాద్, ఎన్నారై భూషణ్ శశివర్మ, మాజీ జెడ్పిటిసి నరసారెడ్డి, మాజీ ఎంపీటీసీ శివప్రసాద్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు కొండ భాస్కర్ రెడ్డి, గొల్లపల్లి సుబ్బారెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లు రెడ్డి రాణి, రెడ్డి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల స్మశాన వాటిక కబ్జా



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న దిగువ గుళ్ళావాళ్లపల్లి స్మశాన వాటికను ఆక్రమణదారులు గోరీలను సైతం కొల దోసి ఇల్లు నిర్మాణం చేశారని ఎమ్మార్వో దైవాదినానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలియజేస్తూ గత 50 సంవత్సరాలు స్మశాన వాటికను వినియోగించుకుంటున్నామని కొందరు వైసీపీ నాయకులు విలువైన భూమిగా తెలుసుకొని గోరీలను సైతం కులదోసి భూమిని ఆక్రమణ చేసుకొని ఇళ్లను నిర్మాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఉన్నత అధికారులు కలిసి వినతి పత్రాలు అంద జేస్తామని కబ్జా చేసిన వ్యక్తులపైన రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని దళితులైన దిగువ గుళ్ళవాళ్ళపల్లి గ్రామస్తులు ఎమ్మార్వో కి తెలియజేశారు.

# సిఓ కమ్మపల్లెలో పొలం పిలుస్తుంది



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్ : ఓబులవారిపల్లి మండలం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా చిన్న వరంపాడు పంచాయతీలోని కమ్మ పల్లి గ్రామంలో తమల పాకు అరటి పంట పొలాలను పరిశీలించి వాటికి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది మండల వ్యవసాయ అధికారి మల్లికా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవన ఎరువులు జీవన సిలింద్ర నాసినాదంలో గురించి వాటికుల విధానం గురించి రైతులకు వివరించడం జరిగినది ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు వివరిస్తూ వాటి వలన కలిగే ఉపయోగాలు లాభాలు గురించి వివరిం చారు భూసార పరీక్షలు సిసిఆర్సి కార్డ్స్ గురించి వివరించటం వివరించారు రైతు సోదరులకు తప్పని సరిగా క్రాబ్ బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటేశ్వరరావు సర్పంచ్ సభ్యులు పెంచలయ్య అగ్రికల్చర్ అసిస్టెంట్ పశువుల వైద్య అధికారి అసిస్టెంట్ కూటమి నాయకులు పాల్గొన్నారు

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకున్న మంత్రి





రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణం నందలి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని మంగళవారం ఉదయం రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ సంప్రదాయం ప్రకారం జిల్లా దేవాదాయ అధికారి, ఆలయ ఈవో, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం, వేద మంత్రోచ్ఛారణలతో మంత్రిని ఆలయంలోకి తీసుకెళ్లారు. తొలుత ఆలయంలో పరివార దేవతలను మంత్రి దర్శించుకున్నారు. పిదప శ్రీ వీరభద్ర స్వామి, భద్ర కాళి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అన్నమయ్య జిల్లా సుభిక్షంగా ఉండాలని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశ్వీ రచనం చేశారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి, ఆలయ ఈఓ ఆలయ విశిష్ట తను వివరించి, మంత్రికి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని అంద జేశారు. ఆలయంలో అర్చకులు, సిబ్బంది తమ రెగ్యుల రైజేషన్ అంశా న్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఉన్నతాధికారు లతో మాట్లాడి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలో ఉన్న ఆలయాలలో ధూప దీప నైవేద్యం, శ్రీవాణి ట్రస్టు నిధుల కింద ఉన్న దేవాలయ వివరాలు, సర్వ శ్రేయోనిధి ద్వారా జరిగే అభివృద్ధి పనులు, దేవాలయాల ఆస్తులు, వాటి స్థితిగతుల వివరాలను జిల్లా దేవాదాయ శాఖ అధికారి వివరిం చారు. శ్రీ వీరభద్ర స్వామి గుడి ఎదురుగా ట్రాన్స్ఫా ర్మర్ ఉండడంతో ఇబ్బందులు, సమస్యలు ఏర్పడుతున్నట్లు ఆల య ఈఓ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి డివి రమణారెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, అర్చకులు, ఆలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సుండుపల్లి హైస్కూల్ విద్యార్థులు




సుండుపల్లె మేజర్ న్యూస్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సుండుపల్లికి చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పిడి రవీంద్ర రాజు తెలిపారు. ఆయన తెలియజేస్తూ సోమవారం మాసాపేట హైస్కూల్లో నందు జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌పాల్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు ఉమ్మడి కడప జిల్లా జట్టులో సుండుపల్లి హైస్కూల్, కాలేజ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జట్టులో స్థానం దక్కించుకున్నారని తెలిపారు. అండర్14 విభాగంలో సాఫ్ట్ బాల్ క్రీడకు ఎస్ అభి,జీ.కిరణ్ కుమార్, పీ. జేష్ఠ, బేస్ బాల్ అండర్ 14 విభాగంలో జి కిరణ్ కుమార్, జి వంశీ, ఎం సంధ్య సాఫ్ట్ బాల్ అండర్ 17 విభాగంలో ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, బేబీ ఎంపిక కాగా బేస్ బాల్ అండర్ 17 విభాగంలో ఉదయ్ కిరణ్, భరత్ కుమార్, బేబీ ఎంపికైనట్లు పిడి రవీంద్ర రాజు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు జయన్న అభినందించారు.

# నందలూరు రైల్వేకి న్యాయం చేయండి

## ఏడి ఆర్ఎం సుధాకర్‌కు వినతి



నందలూరు, మేజర్ న్యూస్ దశాబ్దాల పాటు ఒక వెలుగు వెలిగిన నందలూరు రైల్వే కి న్యాయం చేయాలని నందలూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో తెదేపా నేతలు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్ అడిషనల్ డివిజన్ రైల్వే మేనేజర్ సుధాకర్ కు విన్నవించారు. మంగళవారం నందలూరుకు విచ్చేసిన ఏడి ఆర్ఎం సుధాకర్ ను కలిసి నందలూరు రైల్వే సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గతంలో నందలూరులో అన్ని రైళ్ళు నిలబడేవని ప్రస్తుతం అనేక రైలు స్టార్టింగ్ ఎత్తివేయడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రైళ్లను నిలిపేలా కృషి చేయాలని విన్నవించారు. ప్రస్తుతం నందలూరు రైల్వే కేంద్రంలో వందల ఎకరాల స్థలంతో పాటు మంచి నీటి సౌకర్యం పుష్కలంగా ఉందని కావలసిన భవనాలు కూడా అందుబాటులో ఉన్నాయని తమరు దయవుంచి దెందులూరు రైల్వే కి న్యాయం చేయాలని విన్నవించారు. అలాగే రైల్వే కళ్యాణ మండపంలో విద్యుత్ సౌకర్యం ఫ్యాన్లు లేకపోవడంతో నిరుపయోగంగా మారే పరిస్థితికి చేరుకుందని గతంలో వచ్చిన ఏసీలను వెనక్కి పంపించేశారని తమరైన కళ్యాణమండపంపై దృష్టి సారించి అభివృద్ధి చేయాలని కోరారు. నందలూరు రైల్వే కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్క అధికారికి మా సమస్యలు చెబుతున్నామని తమరైన మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంబు సూర్యనారాయణ జిల్లా వక్ఫ్ మాజీ కార్యదర్శి సయ్యద్ అమీర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కానకుర్తి వెంకటయ్య మౌలా మట్టిబాబు మెహర్ శివకుమార్ నాగేంద్ర నాగేశ్వరరావు శివనరసింహులు. శ్రీనివాసులు పాల్గొన్నారు.

# విజయాలకు ప్రతీక విజయదశమి

## నలంద పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : మంచితనం, ధైర్యం, న్యాయమైన విజయానికి విజయదశమి చిహ్నంగా నిలుస్తుందని మంగళవారం నలంద పాఠశాలలో జరిగినటువంటి దసరా ముందస్తు వేడుకల్లో కరస్పాండెంట్ వెంకటస్వామి రెడ్డి పేర్కొన్నారు. నలంద పాఠశాలలో విజయదశమి ముందస్తు వేడుకలను పురస్కరించుకుని అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తొమ్మిది రూపాల అమ్మవారి అలంకరణలో అద్భుత ప్రదర్శనలు నిర్వహించారు. కరస్పాండెంట్ వెంకటస్వామి రెడ్డి మాట్లాడుతూ పౌరాణిక మూలాలు మరియు ప్రాంతీయ వైవిధ్యాలకు అతీతంగా విజయదశమి తరతరాలుగా ప్రజలతో ప్రతిధ్వనించే లోతైన ప్రతీకలను కలిగి ఉన్నదని విజయదశమి విశిష్టతను వివరిస్తూ విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ



ముద్దనూరు, మేజర్ న్యూస్: ముద్దనూరు మండల వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాలలో పింఛనుదారులకు సకాలంలో పంపిణీ చేసేందుకు తగు చర్యలను చేపట్టి నట్లు ముద్దనూరు ఎంపీడీవో మకుందా రెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో ఉదయాన్నే పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 5323 మందికి వివిధ రకాల పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా మంగళ వారం సాయంత్రం నాలుగు గంటల సమయానికి 5143 మందికి పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఎంపీడీవో ముకుంద రెడ్డి తనే స్వయంగా ముద్దనూరు మండ లంలోని పెద్దదుద్యాల, నల్లబల్లె గ్రామాలకు వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్ర మాన్ని చేపట్టారు. ఆయా పింఛన్దారుల ఇళ్ల వద్దకు వెళ్లి అందివడం జరిగిం దని ముదునూరు ఎంపీడీవో ముకుందారెడ్డి, ఈవోపీఆర్డి వీరభద్రుడులు తెలిపారు.

# చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పున: ప్రారంభం

ముద్దనూరు మేజర్‌న్యూస్: చెత్త నుంచి సంపదను తయారు చేసే కేంద్రాన్ని అనగా సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ను పున ప్రారంభించినట్లు ముదునూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి, ఈవోపీఆర్డి వీరభద్రుడు లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముద్దనూరు- డి ఎన్ పల్లి సమీపంలో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి పున ప్రారంభించడం జరిగిందన్నారు. ఎస్ డబ్ల్యూ పిసిలను వినియోగంలోకి తెచ్చే చర్యలలో భాగంగా నేడు ఇక్కడ ఈ ఎస్ డబ్ల్యూ పిసి ని పున:ప్రారంభించడం జరిగిందని వివరించారు.



# మునిసిఫల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజరుగా సి.మురళీకృష్ణ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లె మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజరుగా సి.మురళీకృష్ణ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను గతంలో కడప జిల్లా జమ్మలమడుగులో విధులు నిర్వహించే వాడినని,బదిలీపై మదనపల్లెకి రావడం జరిగిందన్నారు. కమిషనర్,ఇతర అధికారులు సిబ్బందితో సమన్వయం తో పనిచేసి మదనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. సి.మురళీకృష్ణకు కమిషనరు ఇతర అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## పెన్షన్ పంపిణీ లో టిడిపి శివయ్య నాయుడు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: బోటుమీది పల్లె పంచాయతీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రైల్వేకోడూరు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆదేశాలు మేరకు టిడిపి నాయకులు శివయ్య నాయుడు పాల్గొన్నార శివయ్య నాయుడు మాట్లాడుతూ గ్రామం లో వృద్ధులకు గ్రామ ప్రజానీకానికి ఎప్పుడు ఏ అవసరాలు ఉన్న గ్రామ అవసరాల నిమిత్తం వెళ్లి నప్పుడు రైల్వే కోడలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రూపానందరెడ్డి సానుకూలంగా స్పందించి సత్వరమే సమస్యల పరిష్కారాన్ని కృషి చేయడం సంతోషం అన్నారు వినూతన పాలనకు శ్రీకారం చుట్టిన రూపానంద రెడ్డి నాయకత్వాన్ని ప్రజలంతా బలపరచాల్సిన అవసరం ఉందన్నారు కార్య క్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మండల స్థాయిలో చెకుముకి పోటీలు



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండల జిల్లా ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి చెకుముకి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ చికుముకి పోటీలకు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల నందు తిమ్మసముద్రం ప్రైవేటు పాఠశాల అయిన లిటిల్ పవర్ హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానాన్ని గెలుపొందారని వీరు జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి పోటీల నందు పాల్గొంటారని జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు జయన్న తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో నూతన మద్యం పాలసీ అమలు

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాలో నూతన మద్యం పాలసీ 2024 అమలులోకి రానున్న సందర్భంగా జిల్లాలో 111 మద్యం షాపులకు అక్టోబరు 9 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, జనాభా ప్రాతిపదికన లైసెన్స్ రుసుము నిర్ణయించబడుతుందని, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నూతన మద్యం పాలసీ 2024 పై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన మద్యం పాలసీపై రాష్ట్ర ప్రభుత్వం జీవో 211 ను విడుదల చేసిందని, ఈ జీవోలోని నిబంధనల మేరకు మద్యం షాపుల ఏర్పాటు నిర్వహణ ఉండబోతుందని తెలిపారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించి 111 షాపులకు అక్టోబర్ 1న నోటిఫికేషన్ విడుదల అయిందని, అక్టోబర్ 9 సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్లో గాని, ఆఫ్ లైన్ లో గాని, దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 11 వ తారీకున జిల్లా కలెక్టర్, లాటరీ పద్ధతి ద్వారా మద్యం షాపుల ఏర్పాటుకు ఎంపిక కాబడిన దరఖాస్తులను ఖరారు చేస్తారన్నారు. మద్యం షాపుల ఏర్పాటుకు ఔత్సాహికులు ముందుకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు.

**నూతన మద్యం పాలసీలోని ముఖ్య అంశాలు**

ఒక వ్యక్తి ఎన్ని షాపులకైనా, ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చు. ప్రతి దరఖాస్తుతో పాటు రెండు లక్షల రూపాయల దరఖాస్తు రుసుమును చెల్లించాలి. లైసెన్స్ రుసుము తిరిగి వెనుకకు ఇవ్వబడదు. లైసెన్సు రుసుమును జనాభా ప్రాతిపదికన నిర్ణయించబడుతుంది. ప్రతి సంవత్సరం లైసెన్సు రుసుము 10 శాతం పెంచబడుతుందన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి మధుసూదన్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బోరు వాహనం

# గోపిదిన్నె పోస్ట్ మాస్టర్ మృతి

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ ఓ బోరువాహనం మొలకలచెరువు రహదారి నుండి తంబళ్లపల్లె వైపు వస్తూ ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన విషాదకర సంఘటన మండలంలో చోటుచేసుకుంది. తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లి కు చెందిన మధుకర్ నాయుడు (42) గోపి దిన్ని అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ గా పనిచేస్తున్నాడు. మంగళవారం యధావిధిగా గోపిదిన్నెలో తన విధులు ముగించుకొని తన స్వగ్రామం గంగిరెడ్డిపల్లెకు తంబళ్లపల్లి మీదుగా ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. మండలంలోని పరసతోపు సచివాలయం ఎదురుగా ములకలచెరువు రహదారి నుండి కె ఏ-01. ఎం యు 8447 నంబరు గల బోరువాహనం ఎదురుగా వస్తూ మధూకర్ నాయుడు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మధుకర్ నాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మధుకర్ నాయుడు భార్య ప్రియ గత మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృత్యువాత పడింది. అతనికి ఇరువురు కుమారులు. పెద్ద కుమారుడు జస్వంత్ నాయుడు మదనపల్లిలో తన అమ్మమ్మ ఇంట్లో చదువుకుంటుండగా చిన్న కుమారుడు సందీప్ తంబళ్లపల్లెకు సమీపంలోని మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. సంఘటన స్థలానికి కూతవేటు దూరంలోని మోడల్ స్కూల్లో ఆయన రెండో కుమారుడు సందీప్ నాయుడు స్కూల్ నుండి వస్తూ తన తండ్రి మధూకర్ నాయుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని తండ్రి మృతదేహం వద్దకు చేరుకొని బోరున వినిపించాడు. ఇంక





మాకు దిక్కెవరు నాన్న అంటూ సందీప్ వెక్కివెక్కి ఏడవడం చూసి సాటి విద్యార్థులు సైతం కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సంఘటన చూసిన ప్రతి ఒక్కరి మనసు కలచివేసింది. రోడ్డు ప్రమాదం సంఘటన తెలుసుకున్న వీఆర్వో రమణ వెంటనే తంబళ్లపల్లె పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు ఎస్సై లోకేష్ రెడ్డి ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్స్ శంకర, గోపాల్ సంఘటన స్థలానికి చేరుకొని బోరువాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి మధుకర్ నాయుడు మృతదేహాన్ని శవ పరీక్షలు నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపారు. మధుకర్ నాయుడు మృత్యువాత పడిన విషయం గంగిరెడ్డి పల్లె లో తెలియ డంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకొని శోకసంద్రంలో మునిగి పోయింది. తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన జస్వంత్, మధుకర్‌ను అన్ని విధాల ఆదుకోవాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## మాకు మీ సేవ చేసే భాగ్యం కల్పించు స్వామి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని ఇరువురు మండలస్థాయి తెలుగు దేశం పార్టీ నాయకులు దర్శించుకుని స్వామి మా(నా)కు మీ సేవ చేసే భాగ్యం కల్పించాలని విడివిడిగా తమ మనసులోని కోరికను కోరుకున్నారు. తంబళ్లపల్లి మల్లయ్య కొండ కమిటీ చైర్మన్ పదవి కోసం పలువురు తెలుగు దేశం కూటమి నాయకులు తమ తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. అయితే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి సామాన్య కార్యకర్తగా తెలుగు యువత అధ్యక్షుడిగా, మండల స్థాయి నాయకుడిగా ఎదిగిన కొటాల శివ కుమార్, మండల మాజీ జడ్పిటిసిగా మరియు దశాబ్ద కాలంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తంబళ్లపల్లె కు చెందిన రామచంద్ర లు ఇరువురు మంగళవారం మల్లయ్య కొండ మహాశివుని దర్శించుకుని తమ మనసులోని కోరికను స్వామి ముందు ఉంచారు. వీరు తెలుగుదేశం పార్టీ కీలక నాయకులతో ఓవైపు రహస్య మతనాలు చేసుకుంటూ మరోవైపు తమ భారం శివుని మీద మోపారు. అయితే ఆ మల్లయ్య కొండ మహాశివుడు వీరి ఇరువురిలో ఎవరిని కటాక్షిస్తాడో లేదా వీరిని కాదని ఈ చైర్మన్ పదవి మరొకరిని వరిస్తుందో వేచి చూడక తప్పదు.

## చంద్రబాబు నాయుడు పాలన దేశానికే ఆదర్శం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని 20వ వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ స్పష్టం చేశారు.మంగళవారం వార్డు పరిధిలో మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా సూచనల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీని పండుగ వాతావరణంలో నిర్వహించారు.ఇందులో భాగంగా నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ సొమ్మును అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ తులసి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పరిపాలన అందిస్తున్నారన్నారు.ప్రతి నెల పెంచిన పెన్షన్ అందించిన వేళ వారి కళ్ళలో ఆనందానికి అవధులు లేవని హర్షం వ్యక్తం చేశారు.తొలిరోజే వార్డు పరిధిలో దాదాపు పెన్షన్ల పంపిణీ పూర్తి చేశామని,ఇందుకు సహకరించిన స్థానిక టిడిపి నాయకులు,సచివాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఎమ్మెల్యే జహా సహకారంతో మున్ముందు 20వ వార్డును ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తాజ్ బాషా ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

### రాష్ట్ర నాయకులు కాడే శ్రీనివాసులు నాయుడు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీలో, బెటాలియన్, భాకరాపేట, పలు గ్రామాలలో వేకువ జామునే పింఛన్ ప్రతి ఇంటి తలుపుతట్టి అధికారులతో మమేకమై తెలుగు తమ్ముళ్లు గ్రామపంచాయతీలో అర్హులైన ప్రతి అవ్వ తాతలకు వికలాంగులకు పింఛన్ మా చేత ఇప్పించడం మా కూటమి పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు మాకు ఇచ్చిన అపూర్వ గౌరవం అని కూటమినేతల పండుగ వాతావరణం అంటూ ఆనంద వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు , తుర్ర ప్రతాప్ నాయుడు, బీసీ నాయకులు, సిగొల్ల కృష్ణ యాదవ్, పెద్దపల్లి గ్రామపంచాయతీ వీఆర్వో టీసి నాని తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వృద్ధాప్య పెన్షన్ పంపిణీ



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ఒంటిమిట్ట మండలం నరవకాటి పల్లి పంచాయతీ రైల్వే స్టేషన్ కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వము సంక్షేమ పథకాలలో భాగంగా అవ్వతాతలకు అందిస్తున్న పెన్షన్ను మంగళవారం ఆ గ్రామంలోని వృద్ధులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ సంక్షేమములో అభివృద్ధి కనపడడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గఫార్ రహిమాన్, వెంకటయ్య, సుబ్బయ్య,, గోవిందు, గ్రామ వాలంటరీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 3 నుంచి 13వ తేదీ వరకు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ శరన్నవరాత్ర మహోత్సవాలు

## దసరా ఉత్సవాల కమిటీ చైర్మన్ పరిటాల వెంకట రమణ



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: ఈ నెల 3వ తేదీ నుంచి 13 వరకు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం శరన్నవరాత్రి మహో త్సవాలు జరుగుతాయని దసరా కమిటీ చైర్మన్ పరిటాల వెంకట రమణయ్య, ఆర్య వైశ్య సంఘం ప్రెసిడెంట్ తల్లం సతీష్ కుమార్‌లు తెలిపారు. మంగళవారం స్థానిక అమ్మవారిశాల దేవస్థానంలోని కళ్యా ణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు పూర్వం పెనుగొండను పాలించిన మహారాజు కుసుమ శ్రేష్టి దంపతులకు వాసవీ దేవి, విరుపాక్షుడను బిడ్డలు ఉండేవారని చెప్పా రు. విష్ణు వర్ధన మహారాజు దేశం లోని అనేక పట్టణాలను సందర్శిస్తూ పెనుగొండకు రాగా అక్కడ వాసవీ దేవి సౌందర్యాన్ని చూసిన రాజు ఆమెను వివాహం చేసుకోవాలని కుసుమ శ్రేష్టికి వర్తమానం పంపగా దానిని వాసవీ దేవి తిరస్కరించిందన్నారు దీంతో ఆగ్రహించిన విష్ణు వర్ధన మహారాజుపై పెనుగొండ ప్రాంత ఆర్యవైశ్యులు యుద్ధం ప్రకటిం చగా 102 గోత్రీకులు యుద్ధానికి సిద్ధం కాగా వాసవీ దేవి వారించి ఆత్మార్పణ చేస్తానని చెప్పగా ఆమెతో పాటు 102 గోత్రీకుల వారు అగ్ని గుండం ప్రవేశం చేయగా వాసవీ దేవి పార్వతి అవతారంలో విష్ణు వర్ధ న మహారాజు శిరస్సు వెయ్యి ముక్కలు వేసిన సందర్భాన్ని పురస్కరిం చుకొని పూర్వం నుంచి ఈ ఉత్సవాలను జరుపుతున్నారని తెలిపారు. ఇందులో భాగంగా 3 వతేదీ నుంచి 13 వరకు ప్రతి రోజూ సాయం త్రం 6 గంటల నుంచి 11 గంటల వరకు అమ్మవారి దర్శనం ఉంటుం దని చెప్పారు. మొదటి రోజు 3 వతేదీ గురువారం శ్రీ దీక్షా బంధన దేవి అలంకారం, రెండవ రోజు 4 వ తేదీ శుక్రవారం శ్రీ రాజ రాజేశ్వ రీ దేవి అలంకారం,మూడవ రోజు 5 వ తేదీ శనివారం శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం, నాల్గవ రోజు 6 వతేదీ ఆదివారం శ్రీ గజలక్ష్మి దేవి అలంకారం ఉంటుందని చెప్పారు అంతే కాకుండా అయిదవ రోజు 7 వ తేదీ సోమవారం శ్రీ మోహిని దేవి అలంకారం,ఆరవ రోజు 8 వ తేదీ మంగళవారం శ్రీ త్రిపురసుందరీ దేవి అలంకారం, ఏడవ రోజు 9 వతేదీ బుధవారం శ్రీ సరస్వతీ దేవి అలంకారం, ఎనిమిదవ రోజు 10వ తేదీ గురువారం శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకారం, తొ మ్మిదవ రోజు 11 వ తేదీ శుక్రవారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి అలంకారం, పదవరోజు 12 వ తేదీ శనివారం శ్రీ విజయ లక్ష్మి దేవి అలంకారం, పదకొండవ రోజు 13 వ తేదీ ఆదివారం దోలాది రోహణ (పవళింపు సేవ) కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు కావున విభక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించాలని కోరారు.

# మండల స్థాయి చెకుముకి పరీక్ష విజయవంతం



కలసపాడు, మేజర్‌న్యూస్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకు ముకి సైన్సు ప్రతిభా పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు ఆ సంస్థ నాయకులు ఖాసిం వల్లి, చంద్రశేఖర్ ఆచారి, గురయ్య, దాదా పీర్, గఫార్, ఇన్నయ్యలు తెలిపారు. మంగళవారం పోరుమామిళ్ల,కలసపాడు, కాశినాయన మండలాలలో సుమారు 30 టీములకు పరీక్షను నిర్వ హించినట్లు వారు తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించేందుకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుటకు ఈ పరీక్షలను నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ పరీక్షలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారని వారు తెలిపారు.ఎనిమిది, తొమ్మిది,పది తరగ తుల విద్యార్థులు పాల్గొన్న ఈ పరీక్షలలో విజేతలై ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి సర్టిఫికెట్లు, మెమోంటోలు,మెడల్స్ ప్రధానం చేయబడతాయని వారు తెలిపారు. అదే విధంగా మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారికి జిల్లా స్థాయిలో అక్టోబర్ 27న పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఆ సంస్థ నాయకులు ఖాసీం వల్లి మాట్లాడుతూ ఈ పరీక్షల విజయవంతానికి సహకరించిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, సైన్స్ ఉపాధ్యాయులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# స్వచ్ఛంద రక్తదాతలకు కృతజ్ఞతలు

## డిజీయం సుమన్ సర్కార్ - ఎస్.ఎం.ఎస్. సి.ఈ.ఓ ఖలీల్ సౌదాఘర్





వేముల, మేజర్‌న్యూస్ : స్వచ్ఛందంగా రక్తదానం చేసిప్రా ణదాతలు అయినటువంటి స్వచ్ఛంద రక్తదాతలకు డిజీయం సుమన్ సర్కార్, ఎస్.ఎం.ఎస్ సిఈఓ ఖలీల్ సౌదాఘర్‌లు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని వేముల మండలం యురేనియం కార్పొరేషన్ ప్రాథ మిక వైద్యాశాల ఆవరణలో యురేనియం కార్పొరేషన్ యాజమాన్యం కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్న యురేనియం డిజీయం సుమన్ సర్కార్,యురేనియం జనరల్ మేనేజర్ సంజయ్ చటర్జీ, ఎస్.ఎం.ఎస్ సిఈఓ ఖలీల్ సౌదాఘర్, సి.ఎస్.ఆర్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ రెడ్డి,సిఎస్ఆర్ కో ఆర్డినేటర్ గంగి రెడ్డి, చీఫ్ సూపరింటెండెంట్ విజయ్ కుమార్,వైద్యాశాల మెడికల్ అధి కారిణి డాక్టర్ బిందు, రక్తనిధి మెడికల్ అధికారిణి డాక్టర్ రేవతి, స్నేహి త అమృత హస్తం సేవాసమితి వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్వచ్ఛందంగా రక్త దానం చేయడం, ప్రాణ దాతలుగా మారడం దేవుడు ఇచ్చిన గొప్ప వరంగా భావించి ప్రతి ఒక్కరు రక్తదాన కార్యక్రమం ఒక సామాజిక బాధ్యతగా అలవరచుకుని కుటుంబ సభ్యులతోనూ, బంధువులతోనూ, సన్నిహితులతోనూ రక్తదానం చేయించే బాధ్యత మనందరిది అన్నారు. అనంతరం స్వచ్ఛంద రక్తదాన ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా రక్తదా న శిబిరంలో యురేనియం సిబ్బంది, ఏపీఎస్‌పిఎఫ్ సిబ్బంది లు రక్తదానం చేశారు.

ఈ శిబిరం లో రక్తదానం చేసిన రక్తదాతలకు కృత జ్ఞతలు తెలుపు తూ ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో రక్తనిధి వైద్యులు డాక్టర్ మారుతీ భార్గవ్, డాక్టర్ నాహీ ద్, ఎస్ పి ఎఫ్ సిబ్బంది అరుణ్, రాజు, భాను ప్రతాప్ మరియు ప్రభు త్వ సర్వజన ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మండల స్థాయి చెకుముకి సంబరాలు విజయవంతం

## ముఖ్య అతిథులచే బహుమతుల ప్రధానం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యర్ర గుంట్ల నందు జనవిజ్ఞాన వేదిక ఆద్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించడం జరిగిందని జెవివి మండల అధ్యక్ష కార్యదర్శులు దినేష్ మరియు రాజులు తెలిపారు. ఈ కార్య క్రమనికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎం ఈ ఓ శివ ప్రసాద్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక విద్యార్థుల్లో మూఢనమ్మకాలను నిర్మూలన చేసి శాస్త్రీయ అవగాహన కల్పించే ఒక మంచి సంస్థ అని అన్నారు. విద్యార్థులు సైన్స్ ను విశ్వసించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు రామాంజనే యులు రెడ్డి మాట్లాడుతూ చెకుముకి వంటి పోటీ పరీక్షల వలన విద్యార్థి దశ నుండే పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. జెవివి జిల్లా కార్యదర్శి సుజన్ కుమార్ మాట్లాడుతూ చెకుముకి పరీక్ష గత 35 సంవత్సరాలుగ జె వి వి విద్యార్థులకు నిర్వహిస్తుందని అన్నారు. దీని వలన విద్యార్థుల్లో విజ్ఞానం పెరుగుతుందని తెలియజేసారు. మొదటి స్థానంలో విజ్ఞాన్ విద్యానికేతన్ హై స్కూల్ రెండో స్థానంలొ సెయింట్ థామస్ హై స్కూల్ మూడవ స్థానంలో సాయి చరణ్ హై స్కూల్ నిలిచాయి. గవర్నమెంట్ పాఠశాల విభాగంలో మొదటి స్థానం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, యర్రగుంట్ల రెండవ స్థానంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, యర్రగుంట్ల మూడవ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలమకూరు నిలిచాయి. విజేతలకు ముఖ్య అతిథులగా పాల్గొన్న ఎంఈఓశివప్రసాద్ మరియు హెడ్ మాస్టర్ రామాంజనేయులు రెడ్డి, జె వి వినాయకుల చేతుల మీదుగా పాఠశాలకు మోమెంటో, విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫి కెట్లుతో పాటు డా. అంబవరం ప్రభాకర్ రెడ్డి రచించిన 'విద్యార్థి విజయ రహస్యం' అనే పుస్తకం బహుకరించడం జరిగింది. ప్రథమ స్థానంలో నిలిచిన రెండు జట్లు ఈ నెల 27న కడపలో జరిగే జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబాయన్న, కార్యదర్శి సుజన్ కుమార్ దరియా, జెవివి మండల నాయకులు జాకట దినేష్, తప్పేట జయరాజు, పీటర్ సైరో, ఉపాధ్యాయులు బాలకృష్ణ వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు,

# రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



కలసపాడు,మేజర్‌న్యూస్ : మహానంది పల్లె పొలంలో రైతు లతో వ్యవసాయ అధికారి ఎస్ జాకిర్ షరీఫ్ మాట్లాడుతూ రైతులకు వరి మరియు ప్రత్తి పంటలలో యాజమాన్యం లో సూచనలు ఇవ్వడం జరిగినది. ముఖ్యంగా ప్రస్తుతం వరి పంటలో సుడి దోమ యాజమాన్య పద్ధతులు మరియు పిచికారి చేయవలసిన మందులు తెలియచేయడం జరిగింది. వరి పంటలో ఎండు తెగులు నివారణకు నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచకుండా బయటకు వదలవలెను మరియు యూరియా వాడకం తగ్గించి పొటాష్ ఎకరాకు 20 కేజీలు వాడుకొనవలెను అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎం. అశోక్ కుమార్ రెడ్డి, పసు సంవార్ధక సహాయకులు మరియు ఏపీ. సి. ఎన్. ఎఫ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పులివెందులలో వానరానికి అంత్యక్రియలు



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని సాయి బాబా గుడి సమీపాన మంగళవారం మృతిచెందిన వానరానికి(కోతి) పాత్రికేయ మిత్రులు అంత్యక్రియలు నిర్వహించారు. నిత్యం ఉదయం,సాయంత్రం కోతులు కాలనీలో సంచరిస్తూ ఉంటాయి. ఈ క్రమంలో ఉదయం ఓ కోతి చనిపోయి పడి ఉంది. గమనించి స్థానికులు పాత్రికేయలకు చెప్పడంతో అందరూ అక్కడికి చేరుకున్నారు. వానరాన్ని ఆంజనేయుడిగా భావించి కదిరి రోడ్డు ఉన్న ఆంజనేయ స్వామి ఆవరణ సమీపంలో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు శ్రీనివాసులు రెడ్డి,శివశంకర్ రెడ్డి, రాము, రమేష్, లోకేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లయోలా కళాశాలలో స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్రమం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాలలో దాదాపు పదిహేను రోజుల పాటు నుంచి యోగి వేమన విశ్వవిద్యాలయ యన్.యస్.యస్. ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వెంకట రామిరెడ్డి ఆదేశాల మేరకు కళాశాల కరస్పాండెంట్ ఆంటోని స్వామి, ప్రిన్సిపల్ అమల్ ఆరోక్య రాజు, వైస్ ప్రిన్సిపాల్ వన చిన్నప్పా , కళాశాల యన్.యస్.యస్. కో ఆర్డినేటర్ శ్రీమతి కళ్యాణి రెడ్డి ఆధ్వర్యం లో నడుస్తున్నది. ఈ రోజులలో వాలంటీర్లు తమ కళాశాల ను, పరిసరాలను, పక్క గ్రామాలను సందర్శించి కొన్ని ప్రాంతాలను శుభ్ర పరిచారు. పరి శుభ్రత గురించి గ్రామస్థులకు వివరించి డెంగ్యూ, మలేరియా వంటి రోగాల బారిన పడకుండా అవగాహన కల్పించారు. పేరుక పోయిన చెత్త చెదారం అంతటా శుభ్రం చేసి, దోమలు, క్రిమి కీటకాలు వంటివి చేరకుండా పిచికారి చేశారు. అనంతరం ఈ యొక్క కార్యక్రమం లో విద్యార్థులు, గ్రామస్తులు , పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేశారు..

# ఎంపీడీవో వరప్రసాదరావుకు సన్మానం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ల ఎంపీడీవోగా పని చేసి కర్నూల్ జిల్లాకు బదిలీపై వెళుతున్న వర ప్రసాద్ రావును మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, చెన్ను రాజశేఖర్ లు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడుతూ, తన వృత్తి ధర్మంలో బాధ్యతలను ఎంతో నిబద్ధత నిర్వర్తించి సిబ్బందికి సహాయ సహకారాలు అందివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిత్తరవి ప్రకాశ్ రెడ్డి, రఘునాథ రెడ్డి, ఎంపీటీసీలు కల్వకురి రమణ, ఇసాక్, ముర్తుజా, ఉపాధి ఏపీవో రవీంద్రారెడ్డి, కడప జిల్లా వైస్ చైర్మన్ మల్లేశ్వర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఇతర అధికారులు ఆయనను సత్కరించి, సేవలకు గుర్తుగా జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వరప్రసాదరావు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్రమం




పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ : పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల" లో "స్వచ్ఛతా హీ సేవా" ముగింపు కార్యక్రమం మంగళవారం 1 అక్టోబరు కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకొని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. విద్యార్థులు తమని తాము శుభ్రంగా ఉంచుకొని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా గత రెండు వారాలుగా చేసిన మంచి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లగలరని అన్నారు. గత రెండు వారాలుగా చేసిన మంచి కార్యక్రమాలు గుర్తుచేసుకుంటూ విద్యార్థి వాలంటీర్లు తమ అనుభవాలు ముగింపు కార్యక్రమంలో పంచుకున్నారు. చివరి రోజు కార్యక్రమాలలో భాగంగా 'పరిశుభ్రత' కార్యక్రమం మరియు 'ర్యాలీ'లో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ , జాతీయ సేవా పథకము అధికారులు డాక్టర్ జయమ్మ మరియు డాక్టర్ నివేదిత విద్యార్థి వాలంటీర్లతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృత హస్తం సేవా సమితి తరఫున ఎమ్. రాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం రెండు యూనిట్ల విద్యార్థి వాలంటీర్లు, కళాశాల ఆవరణలో వ్యర్థాలు, కలుపు మొక్కలు తొలగించి శుభ్రం చేసి అనంతరం ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరుణ, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి, పీ.డి. డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ పొలం పిలుస్తోంది కార్యక్రమం



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం పెద్దరంగాపురం గ్రామపంచాయతీలో పులివెందుల మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ రైతు అంకిరెడ్డి పొలంలో పత్తి పంట లో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో తోటను పరిశీలించి గమనించగా రసం పీల్చు పురుగును గుర్తించడం జరిగింది వాటి నివారణ కొరకు పసుపు తెలుపు పల్లాలు ఎకరముకు 20 చొప్పున పెట్టాలని తెలియజేయడం అదేవిధంగా సెనగ విత్తుకునే ముందుగా విత్తన శుద్ధి చేయాలని విత్తన శుద్ధికి బీజామృతం డెమో చేసి రైతులకు చూపించడం జరిగింది పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రతి బుధవారం నిర్వహించడం జరుగుతుంది ఈ పొలంబడి కార్యక్రమంలోని గ్రామ రైతులందరినీ భాగస్వామ్యం చేసి పంట కాలము పూర్తి అయ్యేవరకు పంటకు వచ్చే తెగులు పురుగులు సూక్ష్మస్తుల లోపాల గుర్తించి వాటికి నివారణ కొరకు ఏమి చేయాలన్నది ఆ పొలం పిలుస్తోంది కార్యక్రమం సమయంలో నిర్ణయం తీసుకుని యజమాన్య పద్ధతులన్నీటిని కూడా పాటించి సకాలంలో చేయటం వాటిని రైతుల అందరికీ కూడా అవగాహన వచ్చేలా తెలియజేయడం జరుగుతుంది ఉన్నారు. ఉద్యానవన శాఖ అధికారి రాఘ వేందర్ రెడ్డి మాట్లాడుతూ పంటలలో అరటిలో ఎక్కువగా సిగటవా తెగులు వర్షాకాలంలో వస్తుందని నా సకాలంలో పిచికారీలు చేసుకోవాలని అన్నారు చీనీలు ఎక్కువగా చెట్లు చనిపోతూ ఉంటాయి ట్రైకో డెర్మ వీరిడి వాడుకోవడం వల్ల నివారించుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగలక్ష్మి, హెచ్ ఓ రాఘవేందర్ రెడ్డి, . వి ఏ ఏ ,ప్రకృతి వ్యవసాయ అధికారి భాస్కర్ రెడ్డి సుబహానిబీ ఈ క్రాప్స రైతులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## నగర కమిషనర్ జగన్నాథం, సిఐ షేక్ రోషన్,



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం నగర పంచాయతీలో మంగళవారం భారత ప్రభుత్వము, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం కడప శాఖ మరియు మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ" కార్యక్రమంలో భాగంగా వివేకానంద ఇంగ్లీషు మీడియం విద్యార్థులతో కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని పోలీసు స్టేషను %వీ=ా% ఆఫీసు కోర్టు ఆవరణంలో పిచ్చి మొక్కలను మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ కమిషనర్ జగన్నాథం సీఐ రోషన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఎటువంటి జబ్బులు దరిచేరవని పరిసరాల పరిశుభ్రత ప్రతి సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా వారి వారి గ్రామాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛభారత్ యొక్క ఆవశ్యకతను ప్రజలకు ప్రచారం చేసినప్పుడే మన జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్నా స్వచ్ఛ భారతదేశాన్ని మనమందరం త్వరలో చూడగలమని అన్నారు.అలాగే విద్యార్థులతో స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞ చేయించారు అదేవిధంగా స్థానిక డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు లా భాగస్వామ్యంతో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ కుమార్ రెడ్డి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ , వసంత్ , సుబ్బరాయుడు ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెల్లిదండ్ల గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని వెలిదండ్ల గ్రామంలో పొలం పిలుస్తోంది లో భాగంగా మంగళవారం లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్ వ్యవసాయ, అనుబంధ శాఖలు రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ రైతులు ఆధునిక పద్ధతులను అనుసరించి లాభాసాటి వ్యవసాయం చేయాలనీ దానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు సలహాలు పాటించాలని అలాగే రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించాలని రైతులను కోరారు. పశువైద్య అధికారి సుబ్బారాయుడు మాట్లాడుతూ పశు భీమా పథకం, ఆడ దూడలు పుట్టెందుకు ఎద సూదులు సబ్సిడీలో ఉన్నాయని పాడి రైతులు అవకాశంను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జయ నాయక్ మాట్లాడుతూ ప్రతీ రైతు ప్రకృతి వ్యవసాయం పైన అవగాహణ పెంచుకోవాలి, ప్రకృతి రైతులకు అవగాహన కల్పించడం కోసం పంటలో ఘన, ద్రవ జీవామృతం తయారు చేయడం వంటి అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవస్థాధికారి రమేష్, పశు వైద్య అధికారి సుబ్బా రాయుడు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జయ నాయక్ , రైతు సేవ కేంద్ర సిబ్బంది హుస్సేన్, పకృతి వ్యవసాయ సిబ్బంది, ఐసిఆర్పిలు, రైతులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

### విత్తన శుద్ధితో తెగులు నివారించవచ్చు - మండల వ్యవసాయ అధికారి సరస్వతి

కమలాపురం మేజర్ న్యూస్: ప్రతి రైతు పంటలు వేసి సమయంలో విత్తన శుద్ధి ద్వారా తెగులు రాకుండా నివారించవచ్చునని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు మంగళవారం కమలాపురం మండలం టీ చదివిరాళ్ల, రామచంద్రాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో, మినుము పంట వేసిన రైతుల పొలాలను సందర్శించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. అనంతరం ఆమె మాట్లాడుతూ మేలైన వంగడాలను మరియు వ్యాధి నిరోధక శక్తి గల రకాలను రైతులు ఎన్నుకోవాల్సిందిగా తద్వారా అధిక దిగుబడులను సాధించ వచ్చని తెలియజేశారు. శనగ మరియు మినుము పంటల సాగును గూర్చి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. రైతులు తప్పక పాటించాలని, విత్తన శుద్ధి చేయడం వలన 15 నుంచి 25 రోజుల వరకు ఎటువంటి తెగుళ్లు ఆశించదని తెలియజేశారు. విత్తనం వేసిన 48 గంటల లోపు కలుపు నివారణకు పెండి మితాలిన్ 1000 ఎం.ఎల్ ఎకరా పొలానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. సూటి ఎరువుల అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అపరాలను సాగు చేసే పొలాలలో 2 టన్నుల పశువుల ఎరువు, 18 కేజీలు యూరియా, 125 కేజీల ఎస్ఎస్పి 14 కేజీల ఎస్ఎస్పొ (లేదా ) 50 కేజీలు డిఏపి, 14 కేజీలు ఎంఓపి ఎరువులు ఒక ఎకరాకు వాడాలని తెలిపారు. పంటలను ఆశించే తెగుళ్లను నివారించుటకు ట్రైకోడెర్మా విరిడి అనే జీవ నియంత్రక కారకము సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. రబి సీజన్లో సాగు చేసే శనగ విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్లు అక్టోబరు 3 వ తేదీ నుండి రైతు సేవా కేంద్రాలలో ప్రారంభమవుతాయని తెలియజేశారు. 25% రాయితీతో ఒక క్వింటా శనగ పూర్తి ధర రూ.9400 కాగా, రూ.7050లు రైతు వాటాగా తెలి



యజేశారు. భూమి సాంద్రతను పెంచుకునే విధానాలను మరియు యాంత్రిక పద్ధతులలో భాగంగా పలు పంటలను ఆశించే పురుగుల నిఘాకు నియంత్రణకు వినియోగించి వివిధ రకాల ఎర లను గురించి తెలిపారు. పొలంలో పంట విత్తిన లేదా నాటిన 20 నుంచి 25 రోజుల సమయంలో పంటల కంటే కొంచెం ఎత్తులో లింగాకర్షక బుట్టలను, జిగురు అట్టలు 8 పెట్టాలని సూచించారు. లింగాకర్షక బుట్టలలో ఉంచే ల్యూర్‌లను 20 నుంచి 30 రోజులకు ఒకసారి మారుస్తూ ఉండాలని వీటి ద్వారా మగపురుగులన్నీ బుట్టలలో ఉండడం వలన పొలంలో ఉన్న ఆడ రెక్కల పురుగులు కుటుంబ నియంత్రణ పాటించి గ్రుడ్లు పెట్టవని తద్వారా నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది వెంకట రామి రెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు మమత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లతా కుమారి,సోనియా, మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు అక్షింతలు ఎన్డీఏ కూటమికి చెంపపెట్టు

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: లడ్డూ లడాయి విషయంలో సుప్రీంకోర్టు బెంచ్ చేసిన వ్యాఖ్యలు ఎన్డీఏ కూటమి పార్టీలకు చెంపపెట్టు అన్నారు. దేవుడినైనా రాజకీయాలకు దూరంగా పెట్టండి అని సుప్రీంకోర్టు వ్యాఖ్యలు రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగించాయన్నారు. పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా ప్రాయశ్చిత్త దీక్ష మానుకొని, తిరుపతిలో వారాహి సభ విరమించుకుని పరిపాలన మీద దృష్టి పెడితే మంచిదన్నారు. అలాగే గత అనేక ఏళ్లుగా విశాఖ స్టీల్ ప్లాంట్ లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న 4290 మంది కాంట్రాక్టు కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించడం అన్యాయమన్నారు. ఆ కుటుంబాలన్నీ జీవనాధారం కోల్పోయి రోడ్డున పడుతాయన్నారు. తొలగించిన వారందరినీ తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరారు.

### విద్యుత్ సర్దుబాటు చార్జీలు..

2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సర్దుబాటు చార్జీల కింద రూ.8113 కోట్లు, 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.8957 కోట్ల భారం విద్యుత్ వినియోగదారుల మీద వేయాలని చంద్రబాబు ప్రభుత్వం ఆలోచిస్తూ ఉండడం శోచనీయమన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు పెంచమని ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ఛార్జీలు పెంచే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## జిల్లా స్థాయి పోటీలకు స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థులు

### కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్: స్థానిక స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు ఇటీవల ఉమ్మడి కడపజిల్లా వల్లూరు మండలం గంగాయపల్లిలో నిర్వహించిన నియోజకవర్గం స్థాయి కబడ్డీ, కోకో,వాలీబాల్ క్రీడల యందు ప్రతిభా కనపరిచి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై విద్యార్థును స్వామి వివేకానంద ఇంగ్లీషు మీడియం కరస్పాండేట్ రామసుబ్బారెడ్డి, పీఈ టీలు ఓబయ్య, మల్లికార్జున అభినందించారు.. అలాగే రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభను కనబరిచిన కమలాపురం మండలానికి మంచి పేరు తీసురావలన్నారు.

## కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసేవరకు పోరాటం కొనసాగిస్తాం

కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: జిల్లాలో విభజన చట్ట ప్రకారం సెయిల్ ఆధ్వర్యంలో రావలసిన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ నారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సత్తార్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు సగిలి గుర్రప్ప,సిఆర్వి ప్రసాద్. ఏ.ఐ.య స్.బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్,పి.యస్ యూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు, పి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ శంకర్, జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డిఎం ఓబులేష్ యాదవ్, లోక్ సత్తా నాయకులు కృష్ణ, సి ఆర్ విప్రసాద్, ఎంఆర్‌ఎఫ్ రాష్ట్రఅధ్యక్షులు దస్తగిరి దస్తగిరి, మైనుద్దీన్లు డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని, కడప బెంగళూరు రైల్వే పనులను త్వరగా పూర్తి చేయాలని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కడప కోటిరెడ్డి సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ, ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ విభజన చట్ట ప్రకారం కేంద్ర ప్రభుత్వంసెయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయవలసి ఉన్నప్పటికీ కుంటి సాకులు చూపించి, నిర్మాణం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేయడం సిగ్గుచేట న్నారు జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు జరిగితే ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దొరుకుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేంద్ర, నాగేంద్ర, గోపి, నరసింహ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీపేట విద్యుత్ శాఖలో అవినీతి జలగలు

### ప్రభుత్వం నియమించిన ఏ.ఇ కి అధికారం ఇవ్వకుండా ఎనిమిది నెలల గా రోడ్లపాలు
### విద్యుత్ శాఖలో చక్రం తిప్పుతున్న సబ్ ఇంజనీర్ సబ్ ఇంజనీర్ కు బంధువైన మరో వ్యక్తితో ఆర్థిక లావాదేవీలు
### వచ్చిన ఏడాదిలోనే కోట్ల రూపాయల్లో రైతులు నుంచి మధ్యవర్తి ద్వారా వసూలు
### అధికారం లేక రోడ్ల మీద తిరుగుతున్న పెర్మనెంట్ ఏ.ఇ

ఖాజీపేట మేజర్ న్యూస్ : కడప జిల్లా ఖాజీపేట మండలంలో ఉన్నత విద్యుత్ అధికారి లేక సుమారు సంవత్సరం కావస్తుందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో మీరే అర్థం చేసుకోవచ్చు అసిస్టెంట్ ఇంజనీరు కాకపోయినా అన్ని తానే వ్యవహరిస్తున్న సబ్ ఇంజనీర్. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు సబ్ ఇంజనీర్ గా చార్జి చార్జి తీసుకుని ఏ.ఇ గా అన్ని తానే వ్యవహరిస్తున్న అటు అధికార పక్షం ప్రతిపక్షం అతనికి వత్తాసు పలకడం విశేషం సబ్ ఇంజనీర్ రాజకీయ పలుకుబడితో వచ్చిన ఏఈకి సిమ్ కూడా ఇవ్వకుండా ఉద్యోగంలో జాయిన్ కాకుండా చేశారంటే ఎంత రాజకీయ అండదండలు ఉన్నాయో అర్థం అవుతుంది. ఇప్పటికే ఆయనకు సుమారు 9 నెలల నుంచి ఉద్యోగం లేక రోడ్ల వెంబడి తిరగడంతో పాటు గత ఎమ్మెల్యే ప్రస్తుత ఎమ్మెల్యేలను కలిసి నా ప్రయోజనం లేదని పిచ్చివాడి మాదిరి తిరుగుతున్నాడు అంటే ఇక్కడ ఎలాంటి ఆధిపత్యం రాజ్యమేలుతుందో మీకు తెలుస్తుంది సబ్ ఇంజనీర్ అధికారం చేపట్టి ఇస్తాను సొరంగా కాదేది అనర్థం అన్నట్టుగా ఎవరిని వదలకుండా బిల్లులు వేయకుండా స్వతంత్రంగా ట్రాన్స్ఫారాలను బిగించడంతోపాటు ఒక మధ్యవర్తిని పెట్టుకుని డబ్బులు దండుకొని .సుమారు కోట్ల రూపాయలు వెనుకేసినట్టు విద్యుత్ సిబ్బంది చెప్తున్నారు ఇదొక్కటి అనుకుంటే మీరు తప్పులో కాలేసినట్లే జగనన్న జలసిరి కింద వచ్చిన మండలంలోని అన్ని బోర్లకు ట్రాన్స్ఫారములు బిగించే ప్రయత్నంలో ఒక్కొక్కరి నుంచి సుమారు 30 వేల నుంచి 40 వేల రూపాయలు మధ్యవర్తుల ద్వారా దోచుకుని వారికి మెటీరియల్ కూడా ఇచ్చినట్టు అధికారికంగా మెసేజులు వచ్చాయని రైతులకు గగ్గులు పెడుతున్నారు. ఇచ్చిన డబ్బులలో కేవలం 12,500 డిడి కట్టి మిగతావన్నీ స్వాహా చేశారని మరికొన్ని రైతులు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు ఎవరి సబ్ ఇంజనీర్ ఏమిటి అతని పలుకుబడి అని నియోజకవర్గం ఒక్కసారి ముక్కున వేలు వేసుకుంటే పరిస్థితి తలెత్తింది ఇలా చెప్పుకుంటూ పోతే కరెంటు కహానీలు కోకోలుగా ఉన్నాయి ఇంకొక అడుగు ముందుకేసి



సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారాలు ఎస్టిమేషన్ లేకుండానే లైన్ మాన్ లకు తెలియకుండానే సుమారు 20 ట్రాన్స్ఫారాలు బిగించారు దీని వెనుక ఒక సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్న సబ్ ఇంజనీర్ కు బంధువు కావడంతో ఒక ఎత్తు అయితే అన్నీ తానే వ్యవహరించడం మరో ఎత్తు... మండలంలో పలువురు ప్రజలు భారీగా విమర్శించుకుంటున్నారు

## దేవి శరన్నవరాత్రులకు సర్వం సిద్ధం



సింహాద్రిపురం మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం బైపాస్ రోడ్డులో నీ కొత్తూరు చౌడేశ్వరి దేవి దసరా నవ రాత్రుల ఉత్యవాల కు ఆలయ కమిటీ ఏర్పాటు సిద్ధం చేసారు 3వ తేది గురు వారం నుంచి 12 వ తేదీ శనివారం వరకు అమ్మ వారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం వివ్వనున్నారు. భక్తులు దసరా వేడుకల్లో పాల్గొని అమ్మ వారి అంగ్రహం పొందాలని ఆలయ కమిటీ కోరారు.

## మట్టిని తరలిస్తున్న టిప్పర్లు స్వాధీనం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మండలంలో అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలి స్తున్న రెండు టిప్పర్లు జెసిబిని మంగళవారం స్వాధీ నం చేసుకున్నట్లు రాజు పాళెం, ఎస్ఐకె. వెంకటరమణ తెలిపారు. ఈ మట్టి తరలింపు పై నలుగురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామన్నారు